REGD. No. H 18

విడిప్రతి 0-25 పై.

31-3-67 శుక్రవారం

శ్రీమతికి
కలకాలపు పంట
కాల్‌గ్యాస్‌తో వంట
పొగతోలేదు తంట
★ ★ ★ ★
రెడ్డి అండ్ రెడ్డి
ఫోన్: 666—నెల్లూరు.
బ్రాంచీలు:- గూడూరు, కావలి.

జనాభిప్రాయ

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 13

Ice from Madras
Available at Nellore.
GOLD SPOT
విజయ్
ఎంటర్ ప్రయిజెస్,
ట్రంకురోడ్డు — నెల్లూరు.

హరియాణా హడలా? జనకాంగ్రెస్ జడుపా?

వి. సి. కి మంత్రిత్వం—
బ్రహ్మానంద రెడ్డి నిర్ణయం?

(మా ప్రత్యేక ప్రతినిధి)

మంత్రివర్గ విస్తరణ, అనంతపై పార్టీ యులకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం—ఈ విషయాల్లో యీ వారంలో రాజధానిలో కొంత పంచలనం ప్రారంభమైంది. వి. సి. సుబ్బారెడ్డిగారిని, వారి వర్గంలో మరొక రిద్దరిని మంత్రివర్గంలోకి తీసుకోవచ్చునని; ప్రస్తుత డేటీ మంత్రులు ఒకరిద్దరికి క్యాబినెట్ ప్రమోషన్ లభించవచ్చుననే వదంతులుకూడా వ్యాపించాయి.

'అంధ్రప్రభ' అధిపతి, పురయులకు మిత్రుడైన శ్రీ శంభుప్రసాద్ బ్రహ్మానంద రెడ్డి—వి. సి. సుబ్బారెడ్డిగారలను తన ఇనకు ఆహ్వానించి ఈ సంప్రతింపులకు పూనుకొన్నాడు. పార్టీలో ఐక్యత, మంత్రివర్గంలో ఏకత్వం వుండవలసిన అవసరం నేడెంతైనావుందని, కావున మంత్రివర్గంలో



అనివార్య మంత్రిత్వం

చేరవలసిందిగా శ్రీ బ్రహ్మానందరెడ్డి వి. సి. ని ఆహ్వానించాడని; వి. సి. తన అనుయాయులతో తాను సంప్రతి విషయం చెప్పలేనని చెప్పి, తనతోబాటు తనవర్గంలోని కనీసం ఇద్దరికైనా మంత్రివర్గంలో స్థానమివ్వాలని కోరారం తెలుస్తున్నది. ముఖ్యమంత్రి మాత్రం ముందు సుబ్బారెడ్డిగారిని చేరవలసిందిగా కోరారట. దానికి వారు ఏమిచెప్పారో తెలియదు. సుబ్బారెడ్డిగారు బ్రహ్మానంద రెడ్డిగారి ప్రతిపాదనపై తన వర్గీయులతో సంప్రతింపులు జరిపారట; 9 మందిగల క్యాబినెట్‌లో తమవర్గం ముగ్గురికైనా స్థానం యివ్వనిదే చేరగూడదని కొందరు చెప్పారని తెలుస్తున్నది. దీనిపైన ఏమి జరిగిందో తెలియలేదు. బ్రహ్మానందరెడ్డి—

—కొరవ 5 వ పేజీలో



ఉత్తరప్రదేశ్ గవర్నరుగా నియమితులైన
డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి

"ముఖ్యమంత్రి ముంచాడు"
—నెల్లూరులో అలజడి, ఆందోళన

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ వి. సి. సుబ్బారెడ్డిగారిని మంత్రిగా తీసుకోబోతున్నారనే వార్త నెల్లూరులోని ఒకవర్గంలో అలజడిని, ఆందోళనను; రాజకీయేతరులైన వ్యక్తులలో సంభ్రమాశ్చర్యాలను కల్గించాయి. వి. సి. మంత్రిత్వాన్ని వ్యతిరేకించినవారిమాత్రమైనప్పటికి ఇటీవల పరిణామాలవల్ల కాదించడం జరిగింది. వి.సి.కి మంత్రిత్వాన్ని వాగ్దానంచేసి బ్రహ్మానందరెడ్డిగారు దివరన ముగించడం, నీలం సంజీవరెడ్డిగారికి కేంద్రంలో పట్టు నడలడం —ఈ కారణాలతో ఇక వి. సి. కి మంత్రిత్వముండబోదనే అందరూ అనుకున్నారు. ఈ వేమర పాటులో దూకిన వార్తకాబట్టే అనూహిత మైన నివ్వెరపాటును కల్గించింది.

నాయకత్వ ఎన్నికానంతరం శ్రీ బ్రహ్మానందరెడ్డి వి. సి. సుబ్బారెడ్డిగారికి మంత్రిత్వం ఇవ్వతోచున్నారని తెలిసినపుడు అది నహజపరిణామం కాదని సామాన్యులసైతం కాదించారు. అప్పుడు ముఖ్యమంత్రివర్గీయులు వి. సి. మంత్రిత్వం కాయమనుకున్నారు. కాని వి. సి. వర్గీయులే దాన్ని నమ్మలేక పోయారు. పీఠికెక్కి తిట్టుకున్న, ఉప్పీలు పట్టుకున్న బ్రహ్మానందరెడ్డి వి. సి. కి మంత్రిత్వం ఇస్తాననడమేమిటి, వి. సి. దానికి నమ్మకించడమేమిటి అని అందరూ ఆశ్చర్యపడినారు. రాజకీయాల

—కొరవ 5 వ పేజీలో



ఐక్యతా ప్రయత్నం

నెల్లూరు శ్రీ లీలామహల్‌లో
31-3-67 తేది శుక్రవారంనుండి
రోజూ 3 ఆటలు. ఆదివారం 4 ఆటలు.

"నిన్న - నేడు - రేపు"
Yesterday - Today and Tomorrow
[సినిమాస్కోప్] [కలర్]

వ్యవంద ప్రఖ్యాత సినినటి శ్రీమతి సోఫియాలారెన్ ఈ చిత్రంలోని నటన వ్యవంద ప్రేక్షకులచే వేనోళ్ళ కొనియాడబడినది. వ్యవంచంలోనెల్ల అత్యుత్తమంగా అకాడమి అవార్డుపొంది పెద్దపెద్ద నగరాలలో వారాల తరబడి ప్రదర్శింపబడిన గొప్ప చిత్రం - యిటువంటి చిత్రం మీ జీవితంలో చూడియుండరు - చూడరు - చూడబోరు.

ఇండియా అంతట ప్రఖ్యాతి వహించిన - రుచికరమైన
Kwality "క్వాలిటి" ఐస్‌క్రీం మరియు
పూర్ణావారి స్పెషల్ కూల్‌డ్రింక్సు, లియోని, ఆరంజి
క్రమ్, సోడాలను కావలి టౌన్‌లో
విక్రయించుటకుగాను
లక్ష్మి స్టోర్సు
(మునిసిపల్ రోడ్డు యెదురుగా)
ట్రంకురోడ్డు — కావలి
వారిని నియమించితిమి - వారి వ్యాపారాభివృద్ధికి మునుపటి
వలెనే సహకరించవలసినదిగా కోరుచున్నాము.
..... ఇట్లు .....
పూర్ణా బిస్కెట్ ఫ్యాక్టరి,
నెల్లూరు

జమీన్‌రైతు

శ్రీ పరాభవ ఫాల్గుణ బహుళ షష్టి ★ శుక్రవారం 31-3-1967

శ్రీ గోపాలరెడ్డి

డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారిని ఉత్తరప్రదేశ్ గవర్నరుగా నియమించినట్లు అధికార ప్రకటన వెలువడింది. గోపాలరెడ్డిగారితో పాటు పార్లమెంటు మాజీ స్పీకరు శ్రీ హుకుంసింగ్, మాజీ న్యాయశాఖామంత్రి శ్రీ పాతక్‌కూడా గవర్నర్లుగా నియమింపబడినారు.

శ్రీ గోపాలరెడ్డిగారు గవర్నరుగా పోతారనేది ఏనాడో నిర్ణయమైన విషయం. అ ముహూర్తం ఈనాడు ఖరిరింది. గోపాలరెడ్డిగారి వయస్సు, పరిణతానుభవము, స్వభావము, విశాలదృక్పథము, వివాద రాహిత్యము ఇవన్నీ గవర్నరు పదవికి వారినెంతో అర్హం చేసున్నవి. గవర్నరుపదవి గోపాలరెడ్డిగారికి పెద్దది కాకపోవచ్చుగాని, గోపాలరెడ్డిగారివల్ల అవపదవి మాన్యత చెందుతుంది.

మువ్వయిదేళ్ల వ్యవ్వల రాజకీయ జీవితాన్ని, ప్రజాహిత జీవితాన్ని గడిపిన వారుశ్రీగోపాలరెడ్డిగారు.దాదాపుపదిహేనేళ్లు మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా వ్యవహరించినవారు శ్రీ గోపాలరెడ్డిగారు. పరిపాలనలో వున్నత ప్రమాణాలను పాటించినవారు శ్రీ గోపాలరెడ్డిగారు. అధికారంలో వున్నవ్వుడు, లేనప్పుడుకూడా నిష్కళంకుడుగా కీర్తిగౌరవాలను పొందగలిగిన వారు గోపాలరెడ్డిగారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షత మొదలు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షతవరకు భక్తిప్రవత్తులతో, క్రమశిక్షణతో, కాంగ్రెస్ సంస్థను సేవించిన వారు గోపాలరెడ్డిగారు. అధికార కార్యతలను, సంస్థ పదవులను సమాదరంతో, సంతోషంతో నిర్వహించినవారు గోపాలరెడ్డిగారు. పదవినోసం ప్రాకులాడడం, పదరాపాట్లు పడడం, ఎగుడు దిగుడుగా ఏ పెట్టుగా వ్యవహరించడం, ముఠాల మసిబూసుకొని సంకుచితమై పోవడం సుదీర్ఘమైన గోపాలరెడ్డిగారి రాజకీయ జీవితాన్ని సాంతంగా పరిశీలిస్తే ఎక్కడా కనుపించదు. ఏ పదవి వచ్చినా వారికి అయాచితంగానే, అప్రయత్నంగానే వచ్చింది. 1937 లో రాజాజీ మొదలు 1962 లో నెహ్రూజీ వరకు గోపాలరెడ్డిగారిని పిలిచి మంత్రిత్వాలనిచ్చారేగాని, గోపాలరెడ్డిగారు వారి దృష్టిలోకిరిగి పదవులను సంపాదించుకోలేదు. పదవిని యిచ్చినవుడు ఎంత వ్యతిష్ఠతో నిర్వహించారో, పదవి లేనప్పుడూ అంతే హుందాతో వ్యవహరించారు. కామరాజ్ పథకం క్రింద మంత్రిత్వాన్ని వదలుకున్నవుడు, వారు నిరుత్సాహాన్ని పొందలేదు, అసంతృప్తి చెందలేదు, అనుచితంగా ప్రకటనలు చేయలేదు పరికదా; ఒక నుశిక్షిత కాంగ్రెస్‌వాదిగా నేరుగా ప్రజలమధ్యకు వచ్చి కామరాజ్ పథకాన్ని సమర్థించి, ద్విగుణీకృతోత్సాహంతో కాంగ్రెస్ వ్యాపారం చేశారు. ప్రజాసేవారంగంలో అంత వుదాత్తంగా వ్యవహరించే వ్యక్తులు ఈరోజుల్లో అరుదు.

రాజకీయాలలో గోపాలరెడ్డిగారికి ఎంతటి పరిపూర్ణమైన పాత్రవుందో; సాహిత్య కళారంగాలలో అంతకు సమానమైన పాత్రవుంది. ఒకటి రాజకీయాలలో, ఒకటి సాహిత్యకళారంగాలలో సమానాభిప్రాయాలుగల రాజకీయవాదులుఅరుదు; అందులో కాంగ్రెస్‌లో మరీమరీ అరుదు. గోపాలరెడ్డిగారి సాహిత్యాభినివేశం, కళాభిమానం, నంస్కృతిప్రియత్వం వారి రాజకీయజీవితాన్ని ఒకవిధంగా పరిమళవంతం చేశాయేమోననిపిస్తుంది. అందువల్లనే వారు మామూలు రాజకీయవాదిగా రాజకీయాలలోనే మునిగితేలలేదు; రాజకీయాలే జీవితపరమావధి అనుకోలేదు. రాజకీయ – సాహిత్యరంగాలను మేళవించి రాణకెక్కారు శ్రీ గోపాలరెడ్డి. మంత్రిగా వున్నా లేకపోయినా ప్రియకరమైన కార్యకలాపాలతో గోపాలరెడ్డిగారు వెలుగులో వుండగలిగారంటే, ఖహుముఖమైన వారి సేవారంగాలే కారణం. పదవి లేకుంటే, రాజకీయాలు లేకుంటే మరుగునపడిపోవలసిన అవనరం గోపాలరెడ్డిగారికి కలుగలేదు.

నలభైవిళ్ళపాటు– విద్యార్థిదశనుండికూడా ప్రజలమధ్య వుంటూ ప్రజలతో మెలగుతుండిన గోపాలరెడ్డిగారు, న్యస్తి వలుకుతున్నారనుంగాని, ప్రజలకు– ప్రజాసేవారంగానికి కొంత దూరమైపోతున్నారేమోననే కొరత ఏర్పడుతున్నది. ఏమైనా నేటి కళ్మల రాజకీయ వాతావరణంలో గోపాలరెడ్డిగారివంటి నిష్కళంక, నిజాయితీపరులు ఇలాంటి పదవులకు పోవడమే వుత్తమమని మా అభిప్రాయం. మంత్రిపదవులతో, నిత్య రాజకీయాలతో విసుగు చెందినందువల్లనే, గోపాలరెడ్డిగారు మార్పు అభిలషించారు. పార్లమెంటు అభ్యర్థిగా దరఖాస్తు చేయవలసి వచ్చినవుడు కూడా వారు అర్ధ హృదయంతోనే చేశారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మాట చెప్పినవుడు పోటీనుండి నంతోషంగా విరమించుకున్నారు. గోపాలరెడ్డిగారు పార్లమెంటుకు ఎన్నికకావడం ఖాయం టుందనుకున్నవారుకూడా, కాంగ్రెస్‌లో పొడసూపిన ముఠా పరిణామాలను చూచిన తర్వాత గోపాలరెడ్డిగారి నిర్ణయం ఎంతో వివేకవంతమైనదని ఖాచించక తప్పలేదు.

గవర్నరు పదవి గోపాలరెడ్డిగారికి ఎంతో తగినది. వారి సాహిత్య, సాంస్కృతిక కళాసేవాభి నివేశానికి ఎంతో అవకాశాన్ని కల్గించేది. వారు ఈ పదవిలో ఇంకా ఎక్కువగా రాణించగలరు, అదర్శ గవర్నరుగా కీర్తి గడించగలరని మా నమ్మకం. నిత్య రాజకీయాలనుండి వైదొలగుతూ, ప్రజలకు – రాష్ట్రానికి మండలానికికూడా-దూరమవుతున్నారనే కొరతవున్నా, వారికితగిన పదవి లభించినందుకు వంతోషిస్తున్నాము. దేశంలోని పెద్దరాష్ట్రానికి రాజ్యాంగాధిపతి అవుతున్న శ్రీ గోపాలరెడ్డిగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము.

కేంద్రమంత్రిత్వంతో, ముఖ్యమంత్రిత్వంతో, కేంద్రమంత్రిత్వంతో నెల్లూరుకు గుర్తింపును తెచ్చారు శ్రీ గోపాలరెడ్డి. ఇప్పుడు గవర్నరు పదవిద్వారాకూడా మండలానికి కీర్తిశేస్తున్నారు. ఈ పదవులన్నిటిని నిర్వహించిన మొదటి నెల్లూరీయుడు శ్రీ గోపాలరెడ్డిగారు కావడం గర్వకారణం. నెల్లూరు మండలీయుల పక్షంగాకూడా వారికి ప్రత్యేకంగా శుభాభినందలు తెలియజేస్తున్నాము.

••• ఈవారం విశేషాలు •••

మన రాష్ట్రపతి ఎవరు?

మనకు కాబోయే రాష్ట్రపతి ఎవరు? కాంగ్రెస్‌పార్టీ ఎవరిని నిర్ణయిస్తుంది? ప్రతిపక్షాలు ఎవరిని నమర్థిస్తాయి?

రాష్ట్రపతి ఎన్నిక పెద్ద వివాదాంశంగా పరిణమించినా పరిణమించవచ్చు. డాక్టరు నర్వేపల్లి రాధాకృష్ణన్ ఇంకో 'టరం' రాష్ట్రపతిగా వుండుటకు నుముఖులని డి. ఎం. కె. నాయకుడు ప్రకటించాడు. స్వతంత్రపార్టీ చక్రవర్తి రాజాజీ రాధాకృష్ణన్‌గారినే బలపరుస్తున్నారు. శ్రీ రాధాకృష్ణన్ అయితే తమకు అభ్యంతరంలేదని జనసంఘం ప్రకటించింది. తక్కిన పార్టీలు ఏమనుకుంటున్నవో తెలియదు.

ప్రస్తుత ఉపరాష్ట్రపతిగావున్న డాక్టరు జకీర్‌హుసేన్ రాష్ట్రపతిత్వానికి ఒకఅభ్యర్థి. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వీరి అభ్యర్థిత్వాన్నే బలపరచవచ్చు; కాంగ్రెస్ కార్యవర్గమూ వీరినే అభ్యర్థిగా నిర్ణయించవచ్చు. భారతదేశం అనుసరిస్తున్న మతాతీత విధానానికి జకీర్‌హుసేన్ అభ్యర్థిత్వం గీటురాయిగా గలదనే అభిప్రాయం, ముఖ్యంగా విదేశాలలో వున్నట్టుంది.

రాధాకృష్ణన్ వయస్సు మళ్ళినవాడు; కంటిచూపుకూడా సరిగాలేదు. ఆరోగ్యం అంతకుముందేలేదు; ఒక కాగితం పట్టుకొని చదివేపటుత్వంకూడాలేదు. విదేశ పర్యటనలకు, వరస్పర సంబంధాల అభివృద్ధికి శక్తి, ఓపికలేవు. ఇవన్నీకాక ఇటీవల వారి వుపన్యాసాలు పాలకవర్గానికి ప్రాణాంతకంగా వుంటున్నాయి. మరీమొన్న రివల్యూషన్ దినోత్సవ వుపన్యానం ఎన్నికలముందు కాంగ్రెస్‌కు తీరని అపకారం చేసేదిగా వుండినది. ఈ అన్ని కారణాలతో వారి అభ్యర్థిత్వంపట్ల కాంగ్రెస్ ముఖ్యులలో నుముఖాభిప్రాయం వున్నట్లు లేదు. ఇక జాకీర్‌హుసేన్ అగ్నిపరీక్షలకు నిలదిన దేశభక్తిగల ముస్లిం; గాంధీజీకి అత్యంత నన్నిహితుడు; రాధాకృష్ణన్‌గారి వలెనే విద్యావేత్త. హిందూదేశానికి ముస్లిం రాజ్యాంగాధిపతి అనే అధిక్యత, నైతికమైన బలువ పిరి అభ్యర్థిత్వంవల్ల చేకూరుతుంది. అయితే ప్రతిపక్షాలవారూ –ముఖ్యంగా జనసంఘీయులు –వీరి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తాయి.వీరంతాకలిసి ఒక అభ్యర్థిని పెట్టుకున్నా, కాంగ్రెస్ నిర్ణయించే అభ్యర్థే విజయం పొందగలడు.

రాష్ట్రపతి పదవికి శ్రీ జయప్రకాష్ పేరు వచ్చింది. మొదట వచ్చన్నాడు; ఇప్పుడు అందరూ కలిసి వుండమంటే వుంటానంటున్నాడట. రాష్ట్రపతిత్వమనేది కేవలం నర్వ స్వతంత్రమైనదికాదు. ఎంత చెప్పినా తమకు విశ్వాసపాత్రుడైన వ్యక్తి రాష్ట్రపతిగా వుండడం అవనరమని అధికారపార్టీ ఆశిస్తుంది; అందుకు వ్యయ త్నిస్తుంది. జయప్రకాష్‌కి రాష్ట్రపతిగా అర్హుడైన నాయకుడే. కాని వారి స్వతంత్ర ప్రవృత్తి, స్వేచ్ఛగాసాగే వారి ఆలోచనలు, అభిప్రాయాలు –ఈ పదవికి ఎంతవరకు సరిపోతవనేది ఆలోచించవలసిన విషయం.

మొత్తానికి రాష్ట్రపతిత్వం ఒక పెద్ద రగడగా తయారయ్యేట్లేవుంది!

, , ,

పార్లమెంటు డిప్యూటీ స్పీకరు ఎన్నిక రచ్చలు రాచిళ్ళతో జరిగింది. కాంగ్రెస్ సభ్యుడైన శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ ఎన్నుకోబడినాడు. తామంతా వీరంగా నిర్ణయించే అభ్యర్థిని బలపరుస్తామని చెప్పి ప్రధానిమాట తప్పిందని ప్రతిపక్షాలవారు అన్నారు. నామినేషన్లు తుది



వీరా?

నిమిషంవరకు మీలోమీకు ఏకాభిప్రాయం లేకపోయినే నన్నేం చేయమందారు అని జవాబు చెప్పింది ఇందిరమ్మ.



వీరా?

పార్లమెంటులో ప్రతిదీ రబ్బరు అయ్యేట్లుంది; నంజీవరెడ్డిగారికి చేతినిండా పని!

నెల్లూరు జిల్లాపరిషత్తువారి టెండరు నోటీసు

★ ★ ★ ★

1967-1968 నంవత్సరములో నెల్లూరు జిల్లాపరిషత్తుకు "శేర్" నంస్థవారిచే నరఫరా చేయబడు ఆహారపదార్థములు అనగా పాలపొడి పెట్టెలు, రవ్వబస్తాలు, అయిల్ డబ్బాలు లారీలలో యిక్కింద శెలియచేసిన విధముగా రవాణాచేయుటకు లారీ కంపెనీలనుండి, లారీ యజమానులమండి సీల్డుటెండర్లు ఈ దిగువ నంతకముచేసినవారిచే పిలువబడుచున్నది.

(1) నెల్లూరు రైల్వే గూడ్సుషెడ్‌నుండి జిల్లావరిషత్తువారిచే నిర్ణయింపబడిన స్థానిక గోడవునుకు.

(2) నెల్లూరు జిల్లావరిషత్తువారిచే నిర్ణయింపబడిన గోడవునునుండి, నెల్లూరుజిల్లాలోని 21 పంచాయతీనమితి కార్యాలయ ముఖ్యస్థావరములకు.

మొదటిటెండరు:- ఆయాకాలములలో దిగుమతియగు మమూరు యాదిగువ ఆహారపదార్థములు రవాణా చేయవలసియుండును.

(1)	పాలపొడి	12,000 బస్తాలు
(2)	గోధుమ అటుకులు	21,000 ,,
(3)	అయిల్	75,000 డబ్బాలు.

రెండవటెండరు పై ఆహారపదార్థములు మమూరు ప్రతినెల జిల్లాపంచాయతీ నమితుల ముఖ్యస్థావరములకు రవాణాచేయవలసివుండును.

టెండర్లు పెట్టువారు ఈ దిగువ మొత్తములను నెల్లూరు జిల్లావరిషత్తు పండుకు చెల్లించి టెండర్లు పెట్టవలసివుండును.

ప. నెం.	పనిపేరు:	టెండరు దాఖలు చేయునపుడు	టెండరు అంగీకరించిన తర్వాత
(1)	నెల్లూరు రైల్వే గూడ్సుషెడ్డునుండి జిల్లా వరిషత్తుచే నిర్ణయింపబడిన స్థానికగోడవునకు.	రు. 300/-	రు. 500/-
(2)	నెల్లూరుజిల్లాపరిషత్తువారిచే నిర్ణయించబడిన స్థానిక గోడవునునుండి నెల్లూరు జిల్లాలోని పంచాయతీ నమితుల ముఖ్యస్థావరములకు	రు. 500/-	రు. 1500/-

టెండరు ఫారములు, టెండరు కండిషన్సు కావలసినవారు మొదటి టెండరుకు రు. 2/- లు, రెండవ టెండరుకు రు. 5/- లు నెల్లూరు జిల్లావరిషత్తు నిధికి చెల్లించి పొందవచ్చును.

టెండర్లు, టెండరుఫారములలో పూర్తిచేసి నెల్లూరు జిల్లావరిషత్తు సెక్రటరీవారిపేర విడివిడి కవర్లలో పంపవలయును. కవర్లమీద "శేర్" ఆహారపదార్థములు నమితుల ముఖ్యస్థావరములకు రవాణాచేయుటకు "శేర్" ఆహారపదార్థములు రైల్వేగూడ్సుషెడ్‌నుండి గవర్నమెంటు "వేరుహౌను" గోడవునునకు రవాణాచేయుటకు టెండరు అని వ్రాసి రిజిస్టరు పోస్టుద్వారాగాని, స్వయముగాగాని 15-4-67 తేది సాయంకాలం 5 గంటల లోగా దిగువ నంతకము చేసినవారికి చేరునట్లు పంపవలయును. తర్వాత వచ్చిన టెండర్లు నిరాకరించబడును. నకాలములో చేరిన టెండర్లు 15-4-67 తేది సాయంత్రం 5-30 గంటలకు సెక్రటరీవారిచేగాని, వారిచే నిర్ణయించబడిన వారిచేగాని తెరువబడును. యెట్టి కారణము తెలియజేయకనే, ఏ టెండర్లు గాని, అన్ని టెండర్లుగాని, అంగీకరించుటకుగాని, నిరాకరించుటకుగాని జిల్లావరిషత్తు సెక్రటరీవారికి నర్వహక్కులు గలవు.

పి. కృష్ణారావు,
సెక్రటరీ, జిల్లాపరిషత్తు – నెల్లూరు.

లోకవృత్తం
లోకసంచారి

★ జాన్సన్ 'గ్వాం' రాకపోకలు సింగడు అద్దంకికి పోయివచ్చినట్లుంది!
★ ఆసియాలో అగ్గిబుగ్గి చర్చలు- యూరప్‌లో ప్రశాంతత
★ రష్యాపాలకుల వాస్తవిక దృక్పథం

జాన్సన్ 15 వేల మైళ్ళ ప్రయాణం చేసి, గ్వాం అనే పసిఫిక్ దీవిలో చర్చలు జరిపి, తిరిగి క్షేమంగా స్వస్థానం చేరుకున్నాడు. సింగడు అద్దంకికి పోవడమయింది-రావడమయింది!

అక్కడికి తాను చేరేసరికి ఉత్తర వియత్నాం అధ్యక్షుని వద్దనుండి రాజీ సందేశం వస్తుందని ఆయన భావించాడు. ఎందుకంటే, రష్యాద్వారా రాజీకి వెళ్లవద్దని మావో ఉత్తరవియత్నాం అధిపతికి ఆదేశం పంపివుండెను. కావున, నేరుగా హూ-చి-మిన్ రాజీపేరానికి వస్తాడని అమెరికా అధ్యక్షుడు తలంచివుండవచ్చును.

హూ-చి-మిన్ సమాధానానికి సిద్ధమైనాడని తేలింది. తన సీమపై బాంబుల వర్షాన్ని ఆపితే, చర్చలు ఆరంభం కావచ్చునని ఆయన అన్నాడు. బాంబులు వేయుముకాని, దక్షిణవియత్నాంలోకి రహస్యంగా వెళ్ళే ఉత్తరవియత్నాం దళాలను, సప్లయిలను ఉత్తరవియత్నాం ఆపు చేయవలెను-అని అమెరికా అధ్యక్షుడు కోరినాడు. ఇందుకు హో సమ్మతిని తెల్పజాలకపోయెను. అంతట ప్రతిష్టంభన ఏర్పడింది.

ఇక ఐరాస కార్యదర్శియే శరణ్యమట. అగ్రరాజ్యాలు ఆగ్రహాలు చతికిలబడితే ప్రపంచసంస్థ సహాయంకోసం విజ్ఞాపన ప్రారంభమవుతుంది.

మొట్టమొదటనే రష్యా-అమెరికాలు ఐరాస కార్యదర్శికి సంపూర్ణ స్వాతంత్ర్యమిచ్చి, వియత్నాంలో శాంతిని తెమ్మంటే, ఈపాటికి అతడు వియత్నాం కాష్ఠాన్ని ఆర్పివేసేవాడు.

• • •

ఈ వియత్నాంలో ఘర్షణను పెంపు చేయింది, రష్యా-అమెరికాలకు ఆ ప్రాంతంలో యుద్ధాన్ని కలగజేయవలెనని చైనా పాలకులు (మావో బృందం) కుట్ర పన్నుతున్నారని రష్యా మళ్ళీ ఆరోపించింది.

గ్వాంలో జాన్సన్ జరిపింది యుద్ధసభ అని చైనా అమెరికాపై ఆరోపించింది.

జపాన్ అనేకవిధాల వియత్నాంకాండలో అమెరికాకు తోడ్పడుతున్నదని, అట్టి చర్యలను ఆపుజేయ వలసిందని రష్యా జపాన్ ప్రభుత్వాన్ని కోరింది.

• • •

—కొరవ 8 వ పేజీలో

ప్రపంచ వింతలు

గ్రీస్‌లో గ్రుడ్డివాడు 'లా' చదివాడు- లాయరయ్యాడు!

కేవలం గ్రుడ్డివాడు మాత్రమే కాదు, కృత్రిమ కుడిచేయికల్గినవాడు; ఎడమచేతి వొకేవొక వ్రేలుకుమాత్రం స్పర్శజ్ఞానం కల్గినవాడు; 'లా' చదివి న్యాయశాస్త్ర పట్టభద్రుడయ్యాడంటే అది ప్రపంచవింత గాక మరేమవుతుంది?

గ్రీక్‌దేశంలో ఎవాంఘలోస్ జార్జకకిస్ అనే 33 ఏండ్ల యువ కబోది గత సంవత్సరం మే మాసంలో ఏథెన్స్ విశ్వవిద్యాలయపు బార్ పరీక్షలకు కూర్చున్న 360 మందిలోను ప్రథమునిగా ఉత్తీర్ణుడై న్యాయశాస్త్ర పట్టభద్రుడయ్యాడు. గ్రీక్ దేశస్థులు ఆశ్చర్యపడ్డారు. అతనికి కళ్లులేవు; కుడిచేయిపోయింది; ఎడమచేతికి వొకేవొక వ్రేలుకుమాత్రం స్పర్శజ్ఞానం మిగిలింది. ఈ జార్జకకిస్ వొక గొర్రెల కాపర్ల కుటుంబంలోనివాడు. 1944 లో జరిగిన జర్మన్ గని ప్రేలుడులో అతనికి యీ శరీర వైకల్యాలు యేర్పడ్డాయి.


ఎవాంఘలోస్ జార్జకకిస్

మరి ఇట్లాంటి అష్టవక్రవుదికలాంగుడు అంతటి వున్నత విద్యాగరిష్ఠుడెట్లా కాగలిగాడు? అందులు చదువుకొనేదానికి వీలుగా ప్రత్యేకంగా కనుగొనబడిన "బ్రెయిల్లీ" యంత్ర ముద్రణను తన వివ్యాగంతో 'చదివే'వాడు; అంతేకాదు 'టేప్‌రికార్డుల' సాయంతో 60 వేల పేజీల శాసనగ్రంథాలను జ్ఞాపకం వుంచుకొని 'లా' స్కూల్లో గట్టెక్కాడు.

యుద్ధానంతరం, ఏథెన్స్‌లోని అంద

—కొరవ 8 వ పేజీలో

ఎన్నికానంతరం వివిధపార్టీలు - వివిధరాష్ట్రాలు

దేశం ఒక ప్రయోగశాల- అన్నిపార్టీలకు అగ్నిపరీక్ష

ఎన్నికల అనంతరం ఈదేశం ఒక పెద్ద రాజకీయ ప్రయోగశాలగా మారిపోయినది. ఎన్నడూ మనం వూహించనట్టి విచిత్రమైనపరిస్థితిలో పడినాము. వ్యవలతీర్పు అన్నిపార్టీలకు అగ్నిపరీక్షను తెచ్చిపెట్టింది.

ఈ మర్మాన్ని సంపూర్ణంగా గ్రహించి, అత్యుత్తమస్థాయిలో ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువగా నడిపించవలెనని పూనుకున్నాడు మద్రాస్‌ముఖ్యమంత్రి. అంతః కలవరాలు లేవుగనక అతడికార్యం, కష్టసాధ్యమైనా, సఫలం కావడానికి వీలున్నది.

అతడికి పరీక్ష మొదలైనది. ప్రజలకు అన్నంపెట్టడంకోసం ప్రొక్యూర్ మెంట్ (సేకరణ) చేయకతప్పలేదు. సన్నగాండ్లను వదిలి పెద్దరైతులందరి వద్దగల మిగులు ధాన్యమంతా ప్రభుత్వ ధాన్యాగారాలలోకి రావలెననేసరికి, లోగడ చీకటిసొమ్ము దాచిన పెద్దల కొంపలపై జవాకంటాక్షు వుద్యోగులు దాడిజరిపినపుడు పుట్టిన గగ్గోలువంటిది మళ్లీ పుట్టుకవచ్చింది. ఈ ఒత్తిడికిలొంగెనా, ద్రవిడమున్నేత్రకజగం చీలిపోతుంది. లొంగక, పట్టుదీరక ప్రొక్యూర్‌మెంటును ప్రభుత్వం అమలు జరిపెనా, పల్లెటూళ్లలోని భాగ్యవంతులు ద్రవిడమున్నేత్రకజగపు సర్కారుకు విరోధులవుతారు.

వీరి విహితంకంటె, నిజాయితీగల ప్రభుత్వానికి వీరి విరోధమే మేలు. స్థానికంగా పంచాయతీరాజ్యంలో వీరి పలుకుబడి వుండనేవున్నది. వీరి హద్దులు వీరికి తెల్పడం భవిష్యత్ రాజ్యవ్యవహారానికి చాలముఖ్యం. ఈసంగతి అందరికీ తెలుసునుగాని, వీరితో ఒక ముఖ్యమైన ప్రజాసమస్యపై తీకొనడానికి ఎవ్వరూ సిద్ధంగా లేరు. కాంగ్రెస్‌నాయకులకు వీరికిగల సాన్నిహిత్యమే పల్లెటూరిపేదలను కాంగ్రెసుకు దూరంజేసింది.

• • •

అది మద్రాస్ సమస్య అయితే, కేరళ సమస్య మరొకటి. పూర్వం బ్రిటిష్ రాజ్యాంగాన్ని ధ్వంసం (wreck) చేయడానికని అధికార స్వీకారం, రాష్ట్రీయ స్వపరిపాలనలో, జేసిన కాంగ్రెస్ నాయకుల వలెనే నంబూద్రిపాదానికి ఏం చేయవలెనో తోచడంలేదు.

నాటి కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగాన్ని చక్కగా వర్క్ (work) జేసి (wrecking) ధ్వంసంచేయడం మరచినారు తమ పరిపాలనా సామర్థ్యాన్ని రుజువు చేసుకున్నారు. ఇంతలో ద్వితీయ ప్రపంచ సంగ్రామం వచ్చింది. తమ విప్లవోత్సాహాన్ని, విధ్వంసక శక్తిని ప్రదర్శించే అవకాశం కలిగింది. వెంటనే కాంగ్రెస్ పరిపాలకులు అరణ్యవాసం చేశారు. 1941-42 ఉద్యమాలు, అఖాడ్ హింద్‌ఫౌజ్, తదుపరి స్వరాజ్యం-దేశ విభజన-ఈ చరిత్రంతా మన కరగతం.

నంబూద్రిపాద్ ఇప్పుడేం చేస్తాడు? నాటి కాంగ్రెస్ నాయకులకంటె ఒక విధంగా నయం ఆయన. ఏమంటే ఈ రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి లోపల ప్రవేశిస్తున్నానని ఆయన అనలేదు. అందువలన, చక్కగా దీనిని వర్క్‌చేస్తే, సిద్ధాంతరీత్యా ఆయనకెట్టి దోషమూ ఆరోపించడానికి వీలులేదు. ఐతే తన Red guards (రెడ్‌గార్డులు) వలన భయం ఎక్కడ వస్తుందంటే, ఈ రాజ్యాంగంలో ప్రవేశించినదెందుకు అనే ప్రశ్నకు తాను సమాధానం చెప్పలేకపోతే చిక్కువస్తుంది.

అందువలన, బహిరంగసభలో హైదరాబాదు నగరంలో మార్చి 24 న కేరళ ముఖ్యమంత్రి యీ విధంగా ప్రకటించాడు: 'వీలైనంతవరకు స్వల్పంగానైనా ఈ రాజ్యాంగంలో ప్రజలకు మేలు చేయవచ్చు గనక యిందులోకి మేము వచ్చినాము. ప్రజలు మాత్రం జాలిగల్గి వుండవలెను.' అంతటి దయనీయమైనస్థితికి హేతువు? మొదటినుంచీ కాంగ్రెస్ కేంద్రప్రభుత్వ ధోరణి కాంగ్రెసేతర ప్రభుత్వాలకు భిన్నం గనక ఈ ప్రభుత్వాలకు అది అడ్డంవచ్చే ప్రమాదం అధికంగా వున్నదట.


పరీక్ష మొదలైంది- మద్రాస్ డి. ఎం. కె. ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై

ఆ రిమార్కులో సత్యంలేకపోలేదు-కాని అది అత్యల్పం. దేశంలోవున్న ఏ పార్టీ కేంద్రంలో అధికారంలోకివచ్చినా, రాష్ట్రంలోవుండే లెఫ్టు కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వానికి దానికి సంఘర్షణ తప్పదు.

వారం వారం
చక్రధరుడు

ఎందువల్లనంటే ఇవిరెండూ కుక్కలు. రైటిస్ట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రంలోకి వచ్చినా, ఈ కలహం తప్పదు.

కాని, మిగిలిన కాంగ్రెసేతరపక్షాలకూ కాంగ్రెస్‌కేంద్రానికీ అంత భేదాభిప్రాయం తీవ్రంగా రావలసినపనిలేదే?

ఉదా:- శ్రీ గౌతు లచ్చన్న ఉవాచ: 'స్వతంత్రపార్టీ ప్లానింగుకు వ్యతిరేకం కాదు. దేశాన్ని దివాలాతీయించే ప్లానింగ్ విధానానికి విరుద్ధం.'

జనసంఘం రమారమి ఈ ధోరణికే వస్తు. డి. పి. యస్. పి., యస్. యస్. పి. పక్షాలు కాంగ్రెస్‌కంటె మించిన ప్లానింగ్ చేస్తుదిగాని అమల్లో తమ ప్రతాపాన్ని ప్రదర్శించగలవు. రైటిస్టు కమ్యూనిస్టు పార్టీకి కాంగ్రెస్‌ప్లానింగ్ చాలకున్న.

ఈ పరిస్థితిలో కేంద్రంలోని కాంగ్రెసుకూ, అన్ని కాంగ్రెసేతరప్రభుత్వాలకు రాజీలేని వైరుధ్యం వస్తుందని ఎందుకు భావించవలెను?

సరే, ఇక మళ్లీ నంబూద్రిపాద్‌వద్దకు పోదాం. దేశంలో విధ్వంసకవిప్లవం ద్వారానే లెఫ్టు కమ్యూనిస్టుపక్షానికి అధికారం హస్తగతంఅవుతుందనే విశ్వాసం వుంటే, ఆ పథకానికిచేసే ఏర్పాటైటువంటిది? దానికితోడై చేజిక్కిన స్వల్పమైన ప్రభుత్వశక్తి ఏవిధంగా కలిసివస్తుంది? రాగల రెడ్‌గార్డ్స్ క్రోధాన్నుంచి తప్పించుకునే మార్గమేది?

ఇవన్నీ కేరళ ముఖ్యమంత్రిని వేధించే బాధలు.

• • •

—కొరవ 8 వ పేజీలో

బుచ్చిరెడ్డిపాళెం పంచాయతివారి
★★★ ప్రకటన ★★★

బుచ్చిరెడ్డిపాళెం పంచాయతి ఈ దిగువ మదహరింపబడిన పనులకు మరియు పనులకు సీల్డు టెండర్లు రిజిస్టర్డు కంట్రాక్టర్లవద్దనుండి 7-4-1967 తేది సాయంకాలం 4 గంటలలోగా తీసుకొనబడును. యితర వివయములు ఆఫీసు పనిచేయు కాలములో అడిగి తెలిసికొనవచ్చును.

వ. నెం.	పనియొక్క పేరు	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన ధరావతు
(1)	2-వ వార్డులో చిన్నపోయిన కామాక్షమ్మ యింటివద్ద నుంచి, ఒగ్గు పోలయ్య యింటి వరకు డ్రెయిను నిర్మాణము.	రూ. 660/-	రూ. 35/-
(2)	6-వవార్డు కొత్తకాశీపాళెంలో బావి రిపేరు మరియు డ్రెయిను నిర్మాణము.	రూ. 640/-	రూ. 35/-
(3)	4-వ వార్డులో రైన వెంకయ్య యింటివద్ద నుంచి మలిదేవిలోనికి డ్రెయిను నిర్మాణము	రూ. 1030/-	రూ. 50/-
(4)	పంచాయతి మార్కెట్టులో పూరిపాకల నిర్మాణము.	రూ. 1000/-	రూ. 50/-
(5)	1967-68 సంవత్సరములలో జరుగు శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవ సమయములలో టెంపరరీగా పందిళ్లువేసు కొనువారి వద్దనుండి రుసుము వసూలుచేసు కొను హక్కు బహిరంగ వేలము.	—	రూ. 100/-

-పి. రామసుబ్బారెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు - బుచ్చిరెడ్డిపాళెం - నెల్లూరుజిల్లా.

అమ్మకానికి 6 ఎకరాలు

నెల్లూరు వ మి వ గ్రామంలో, నెల్లూరు చెరువు-దెల్టా బాయింటు పారుదలగల 6 ఎకరాల మాగాణి అమ్మబడును. కావలసినవారు-

Advt. Box No. 158,
జమీన్‌రైతు,
నెల్లూరు.

ఉగాదికి

అన్ని కొత్తరకాలు

పొందూరు ఖద్దరు ధోవతులు, షర్టింగులు, కండువాలు, చీరెలు వచ్చివున్నవి.

స్వదేశీ ఖాదీ భాండార్
ట్రంకురోడ్డు – నెల్లూరు.

నెల్లూరు మునిసిపాలిటి
టెండరు నోటీసు

★ ★ ★

1967–68 సంవత్సరం నెల్లూరు మునిసిపాలిటీకి సంబంధించిన ప్రింటింగు మరియు బైండింగు పనులకుగాను సీలు వేయబడిన టెండర్లు నెల్లూరు మునిసిపల్ సెక్రటరీ మరియు స్పెషల్ ఆఫీసరువారిచేత 4-4-67 తేది సాయంత్రం 4 గం॥ లోపు స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అరోజు సా॥ 4 గం॥కు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు పెట్టదలచినవారు రూ. 100/-లు టెండరు డిపాజిట్టు మున్సిపల్ ఖజానాలో చెల్లించి సదరు రశీదు టెండరునకు జతపరచి పంపవలయును. టెండరుకాపీ రూ. 1/-రుసుము చెల్లించి పొందవలెను. టెండరు కాపీయందులేని టెండర్లు స్వీకరింపబడవు. నిర్ణీత తేదిగాని, కాలమునగాని రాని టెండర్లు స్వీకరింపబడవు. మిగత విషయములు ఆఫీసు పనిచేయుకాలమందు తెల్సుకొనవచ్చును. టెండరు కండిషనులు ఆఫీసునందు టెండరుకాపీతో పొందవచ్చును.

యస్. యం. ముర్తుజా,
సెక్రటరీ అండ్ స్పెషల్ ఆఫీసరు,
నెల్లూరు.

నెల్లూరు జిల్లాజడ్జి కోర్టులో

O. P. No. 13 of 1967.

లేటు దొడ్ల సుబ్బారెడ్డిగారి యెస్టేటును గురించి:-

దొడ్ల శంకరమ్మ
దొడ్ల కౌసల్యమ్మ } — పిటిషనర్లు.

1-వ పిటిషనరు కుమారుడున్ను, 2-వ పిటిషనరు భర్తయున్ను అగు దొడ్ల సుబ్బారెడ్డిగారు స్వంతముగా తన ఆస్తిని గురించి ఏలాటి వీలునామా వ్రాయకనే చనిపోయినారని, వారి యావదాస్తికి వారి వారసుగు తమకు లెటర్సు ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ ఇప్పించమని పిటిషను దాఖలుచేసుకొని యున్నందున, అందును ఎవరికేగాని ఏదేని ఆక్షేపణ వున్నయెడల 12-4-67 తేదిన పగలు 11 గంటలకు పై కోర్టువారికి తెలపుకోవచ్చును.

— మేనకూరు ఆదిశేషారెడ్డి,
పిటిషనర్ల వకీలు.

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

శ్రీ గోపాలరెడ్డి

26 తేది వచ్చి వార్తేరుకు పోయారు. ఈరోజు ఢిల్లీకి చేరుతారు. ఏప్రెల్ 6, 7 తేదులలో హైదరాబాదులో వుంటారు. 15 తేది నెల్లూరుకు వస్తారు.

గవర్నరు నియామకానికి ముందు కార్యక్రమం యిది.

భూకంపం

27 తేది మధ్యాహ్నం 1-30, 2-00 గంటల మధ్య జిల్లా అంతటా కనురెప్పపాటు భూమి కంపించింది. 1-50 సమయంలో ఒక పెద్ద శబ్దము, చెక్కలు పగలడం, కుర్చీలు – మంచాలు కదలడం, కూర్చున్నవారు పడుకున్నవారు పడిపోతున్నట్లు అనుభూతి పొందడం–జమీన్‌రైతు భవనంలో, చుట్టుపట్లగూడా గమనించాము.

గూడూరులో కూడా ఇదేవిధంగా వుండినదని, అంగళ్లు – ఆఫీసులు – మైకా కంపెనీలనుండి అందరూ దిగ్భ్రమతో బయటకు వచ్చేశారని, ఒక కంపెనీ ఇంటి పెంకులు జారిపోయినట్లు, ఒక భవనం గోడ పగులుబాసినట్లు, హఠాత్తుగా విద్యుత్ప్రసారం ఆగిపోయినట్లు మా గూడూరు విలేఖరి వ్రాస్తున్నారు.

పొదిలి తాలూకా పలకగనుల ప్రాంతంలో ఆరోజు మధ్యాహ్నం 12-56 గంటలకు వురుముల శబ్దంతో 6 సార్లు భూమికంపించిందని, గోడలు కదిలాయని తుమ్మల చెరువునుండి శ్రీ కె పద్మనాభరెడ్డిగారు వ్రాస్తున్నారు.

జిల్లా అంతటినుండి ఇలాంటి వార్తలే వచ్చాయి. నష్టం ఏమీలేదు.

ఏ. సి మంత్రిత్వవార్త ఒక వర్గానికి పిడుగుపడినంత, భూమి కంపించినంత పనైంది అదే సమయంలో నిజంగా భూకంపమే వచ్చింది!

చంద్రశేఖర్

బుద్ధివాసి –చురుకుదనం, చొరవ, చైతన్యంగల యువకుడు; సంఘసేవలో ఎం. ఏ. పట్టభద్రుడేకాదు, శ్రద్ధాసక్తులు గలవాడు; మనుషులతో మెలగడంలో స్నేహసౌహార్దాలనుపొందడంలో నేర్పుగలవాడు; వాక్పటిమ, రచనాశక్తి గలవాడు; రాజకీయ విజ్ఞానవంతుడైన శ్రీ మోర్ల చంద్రశేఖర్ జిల్లాపౌరసంబంధశాఖాధికారిగా నియమింపబడి 24 తేది చార్జితీసుకున్నాడు. పంచాయితీ రాజ్య రాజకీయాలలో, కాంగ్రెస్ –స్వతంత్ర రాజకీయాలలోగాలిపటంపలెతిరుగుతుండిన ఈయువకుడికి ఈ వుద్యోగం గుదిబొయ్యలాంటిదే కాగలదు. రాజకీయాలను మరచిపోయి, అనధికారిననేది విస్మరించి; అధికారిగా నూత్నరంగంలో, వినూత్న వాతావరణానుగుణంగా వర్తించవలసి వుంటుంది.

ఉన్నతోద్యోగాన్ని పొందిన చంద్రశేఖర్‌ను; అర్హుడైన వ్యక్తికి అర్హమైన వుద్యోగం యిచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము.

రోటరీక్లబ్బు

15 తేది 'వరల్డ్ అండర్ స్టాండింగ్ వీక్' జరిగింది. అధ్యక్షుడు శ్రీ ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు. సిస్టర్ తెరిసెస్సి (హాలెండ్), ఫాదర్ విజాస్టెన్లి (ఇంగ్లండు), బిల్‌హో (అమెరికా), జి. వి. సుబ్బరామయ్యగారలు ప్రపంచ సుహృద్భావాన్నిగూర్చి మాట్లాడారు. కార్యదర్శి శ్రీ సి. వి. గుప్త ధన్యవాదములు చెప్పారు. క్లబ్బు సెంట్ జోసెఫ్ ఇంగ్లీషు మీడియంస్కూలుకు రూ 116/- లు బహూకరించింది.

క్లబ్బుకు ఇటీవల కొత్త కార్యవర్గం ఎన్నికైంది: సి. రామకృష్ణ –అధ్యక్షుడు; పి. సుబ్బరామయ్యశెట్టి, పినుగ పట్టాభిరామరెడ్డి –ఉపాధ్యక్షులు; పి. వి. రమణారెడ్డి –కార్యదర్శి; కె. పురుషోత్తమరావు –సహాయకార్యదర్శి; సి. వి. గుప్త –కోశాధికారి.

కుటుంబ నియంత్రణ

శేఖాల దమయంతీదేవిగారు జిల్లా కుటుంబనియంత్రణ విజ్ఞాన నాయకురాలుగా నియమితులైన తర్వాత ఈ కార్యకలాపాలు ప్రయోజనకరంగానే జరుగుతున్నాయి. ఓపిగ్గా తిరుగుతుంది, వుత్సాహంగా పనిచేస్తుంది. స్త్రీ జనాభ్యుదయ శాఖాధికారిణి అనసూయమ్మ ప్రభృతులు బాగ సహకరిస్తున్నారు.

ఇటీవల యల్లాయపాళెంలో మూడు రోజులపాటు శిక్షణకేంద్రం నిర్వహించబడింది. డి. ఎం. ఓ. శ్రీ నారాయణరెడ్డిగారు ప్రారంభించిన ఈ శిబిరంలో డాక్టర్లు, అధికార్లు పెక్కుమంది వుపన్యసించారు. 15 మంది పురుషులు వాసెక్టమీ ఆపరేషన్లు చేయించుకోగా, 21 మంది స్త్రీలు లూప్‌లు అమర్చుకున్నారు.

బుచ్చిలో కూడా ఇలాంటి శిబిరమే ఒకటి జరిగింది. ఈ ప్రచారము, ఈ కృషి ద్విగుణీకృతం గావడం అవసరం.

త్యాగరాజోత్సవాలు

శ్రీ పండితారాధ్యుల సాంబమూర్తిగారు భిక్షాటనచే సేకరించిన ద్రవ్యంతో త్యాగరాజస్వామి సంస్మరణోత్సవాలు 30 తేది నుండి పురమందిరంలో కడువేడుకగా, కర్ణపేయంగా జరుగుతున్నవి. 3 తేది వరకు వున్నాయి. రోజూ వుదయం సాయంత్రం మేళ–పాట కచ్చేరీలు, కథాకాలక్షేపాలు శ్రోతలకు విందు పెడుతున్నాయి. హాజరుకాండి!

నెల్లూరు బజారు

మొలగొలుకులు పుట్టి (8¾ క్వి.)		460–00
జి. బి.		450–00
టి. కె. ఎం.		400–00
దొంగసంబర్లు		385–00
తెల్లకేసర్లు		385–00
ఎర్రకేసర్లు		375–00
ఈశ్వర్లు		340–00
రాగులు		600–00
జొన్నలు		650–00
ఉలవలు	తూము	46–00
ఏల్లిపెసలు		38–00
పచ్చపెసలు		60–00
నల్లపెసలు		70–00
మినుములు		80–00
కందులు		70–00

— —

పీపుల్స్ పాలిక్లినిక్‌లో క్షయ చికిత్సావిభాగం

డాక్టరు పువ్వలపల్లి రామచంద్రారెడ్డిగారు అన్నివిధాలా వొక విచిత్రమైన విశిష్ట వ్యక్తి. ఆయన నెల్లూరులో స్థాపించిన వ్యథా వైద్యశాల–అంటే 'పీపుల్స్ పాలిక్లినిక్'కు ఒక ప్రత్యేకమైన స్థానమున్నది. క్షయరోగానికి సంబంధించి ప్రభుత్వం తలపెట్టిన వొక నూతన పథకం క్రింద లభించిన కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలను సమీకరించుకొని డాక్టరు రామచంద్రారెడ్డిగారు యిప్పుడు కొత్తగా క్షయరోగ విభాగాన్నికూడా స్థాపించారు. కమ్యూనిస్టుఅని, కమ్యూనిస్టు అభిమాని అని, అందునా లెఫ్టుకమ్యూనిస్టు అభిమాని అని పేర్గాంచిన డాక్టరు రామచంద్రారెడ్డిగారి పీపుల్స్ పాలిక్లినిక్‌కు కాంగ్రెస్ పాలనలోవున్న ప్రభుత్వసహాయం లభించడంకూడా – వొకవిధంగా యీ దేశంలో వైద్యం రాజకీయాలకు, పార్టీలకు అతీతమైందనే విషయాన్ని జనానికి గుర్తుచేస్తున్నదనవచ్చును.

చాలామంది డాక్టర్లు డాక్టర్లుగానే వుండిపోతారు. కాని డాక్టర్ రామ్ (రామచంద్రారెడ్డి) అట్లాకాదు. ఆయన డాక్టరుగా, రాజకీయవాదిగా, నాటక కళాభిమానిగా, విచిత్రవ్యక్తిగా ఎంతో చరిత్ర సృష్టించాడు. ఆమధ్యకొన్నాళ్ళుసినిమాలన్నాడు. కొంతకాలంఆధ్యాత్మికంలోపడ్డాడు,'సర్వధి'నినాదంచేపట్టాడు. మరికొన్నాళ్ళు మునిసిపల్ రాజకీయాలన్నాడు. అన్నీ మానేసి కావలి విశ్వోదయలో విడాణా పెట్టారన్నారు. ఇప్పుడు మళ్లీ మామూలు అవస్థలో వున్నారు. ఆయన 'మూలవిరాట్టు'గా వుంటున్న పీపుల్స్ పాలిక్లినిక్ రోగులకు చికిత్సా కేంద్రంగానేగాక, అరుదారుణ రాజకీయ నాయకులకు, పుద్యమాలకు విడిదిగా, వాహికగా వుంటున్నది.

ఆయన ఏ పనిచేసినా ఆపని వెనుక యెన్నెరకాల నీడలుంటాయి. మూడు సంవత్సరాల క్రితం జికొన్లవేళియానుండి 'మాస్ ఎక్సురేయూనిట్' (పటా ఎక్సురే విభాగం)ను తెచ్చి రూపాయకు ఎక్సురేలు తీయిస్తున్నారు. మళ్ళీ యిప్పుడు మొన్న ఆదివారం క్షయరోగ విభాగాన్ని ప్రారంభం చేసినప్పుడు అల్పాహార విందును యేర్పాటుచేసి ఆఖర్లో అందరికీ మల్లెపూలను కూడా పంచారు.

పీపుల్స్ పాలిక్లినిక్‌లో కొత్తగా నెలకొల్పబడిన క్షయరోగ విభాగానికి నెల్లూరుజిల్లా మెడికల్ ఆఫీసరు శ్రీ బి. నారాయణరెడ్డిగారు ప్రారంభోత్సవం చేస్తూ నెల్లూరులో శ్రీ రామచంద్రారెడ్డిగారి యీ పీపుల్స్‌క్లినిక్ చేస్తున్న సేవను కొనియాడారు. నాలుగోప్రణాళికలో క్షయరోగనివారణ పథకాలకు గాను రు. 33 కోట్లు స్థూలంగా కేటాయింపబడి వున్న దన్నారు. శానిటోరియమ్‌లలో గాకుండా రోగులను తమతమ ఇళ్ళలోనే వుంచి క్షయరోగాన్ని నెమ్మదిచేసే పథకంక్రింద ప్రారంభించిన స్కీములో భాగంగా యీ పీపుల్స్ పాలిక్లినిక్ క్షయరోగ విభాగం యేర్పడిన దన్నారు.

ప్రారంభంలో శ్రీ రామచంద్రారెడ్డిగారు సదస్యులకు స్వాగతంచెప్తూ కేంద్ర ప్రభుత్వ హెల్త్‌శాఖవారు యిచ్చిన 50 వేల రూపాయల గ్రాంటుతోనే శంకరాగ్రహారంలో పీపుల్స్ పాలీక్లినిక్‌లో బిల్డింగు నిర్మాణమైందనీ; అట్లనే ప్రభుత్వమే షుమారు రూ. 10వేలకుపైగా విలువచేసే మందులు, ఇంజక్షన్లు సప్లయి చేసిందనీ, ఇకమీదట ఎప్పటికప్పుడు దఫాలవారీగా ప్రభుత్వమే మందులను సప్లయిచేస్తుంటుందనీ; వీటి సహాయంతో జిల్లాలో టి. బి. వ్యాధినిరోధానికి సంబంధించి తమ క్లినిక్ తగువిధంగా కృషిచేయగలదని చెప్పారు. టి. బి. రోగులకు యీ మందులు వుచితంగానే యివ్వబడతాయనికూడా చెప్పారు.

టి. బి. జిల్లా కంట్రోల్ ఆఫీసరు శ్రీ డి. రామచంద్రారెడ్డిగారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలోనే గాకుండా, ఇట్లాంటి స్వచ్ఛంద చికిత్సాలయాలద్వారా కూడా క్షయరోగులకు టి. బి. మందులు వుచితంగా యివ్వబడుతాయన్నారు. ఆ సందర్భంలో నెల్లూరులో ఈ క్లినిక్‌ను ఎన్నికచేయడం యెంతో హర్షించతగినదన్నారు. పొదిలిప్రాంతంలో ఒక మిషనరీఆసుపత్రికూడా ముందుకొచ్చి కొంత పనిచేస్తున్నదన్నారు.

నెల్లూరు టి. బి. ఆసుపత్రి సూపరింటెండెంటు శ్రీ ఏ. బి. రామచంద్రారెడ్డిగారు ప్రసంగిస్తూ టి. బి. కి సంబంధించిన ఆసక్తికరమైన సాంకేతిక సమాచారాన్ని అందజేశారు.

జిల్లాకలెక్టరు పి. ఎ. శ్రీ జి. వి. చలపతిగారు మాట్లాడుతూ శ్రీ రామచంద్రారెడ్డి తన సహాధ్యాయి అని వెల్లడించారు. ఎన్నో రంగాలలో ప్రభుత్వం అందజేసే సహాయాన్ని ఎన్నోసంస్థలు ఎన్నో విధాలుగా దుర్వినియోగం చేస్తున్నాయనీ; శ్రీ రామచంద్రారెడ్డిగారి పాలీక్లినిక్ అలాపరు చెందదనీ, వారు నూటికి నూరుపాళ్ళు సార్థకమైన సేవాజీవిఅనీ కొనియాడారు.

శ్రీ ఆర్. ఎల్. రెడ్డి మాట్లాడుతూ నెల్లూర్లో కుష్ఠురోగులపేరు చెప్పుకుని బ్రతుకుతున్నసంస్థలుకొన్ని ప్రభుత్వమిచ్చే ధనమంత సాయాన్ని మింగికూర్చుని, కుష్ఠురోగుల్ని వీధుల్లోకి పంపుతున్నాయనీ; ప్రభుత్వం దీన్ని తీవ్రంగా విచారించాల్సిందనీ కోరారు.

చుండి విశ్వనాథం, సెంట్ జోసెఫ్ కాన్వెంట్ నిర్వాహకురాలు కుమారి తెరసెస్సి, ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం వగైరాలంతాకూడా శ్రీ రామచంద్రారెడ్డిని ప్రశంసిస్తూ మాట్లాడారు. దివ్యజ్ఞాన సమాజీయుడు శ్రీ ఎ. గోపాలకృష్ణారెడ్డి డాక్టరు రామచంద్రారెడ్డిలో తాను నిజమైన దివ్యజ్ఞానిని చూస్తున్నానని ఆయనకు సాష్టాంగపడి నమస్కరించాడు.

ఆఖరున శ్రీ రామచంద్రారెడ్డి అందరికీ కృతజ్ఞత చెప్తూ పీపుల్స్‌పాలిక్లినిక్‌లో కేన్సరు విభాగానికికూడా త్వరలో ప్రభుత్వ సహాయం అందనున్నదనీ; డీప్ ఎక్సురే ప్లాంటు వగైరాలను అమర్చుకొని కాన్సరు రోగులకుకూడా తమ క్లినిక్ చికిత్సచేస్తున్నదని చెప్పారు.

ప్రతి క్షయరోగికి వొక రిజిస్టరు యేర్పాటు చేయబడెందనీ, చికిత్స వుచితమనీ, మందులిచ్చినట్లు సంతకాలు తీసుకోబడుతున్నాయనీ; ప్రతినెలకు వొక్కసారైనావచ్చి మందులు తీసుకోవాలనీ; అట్లా తీసుకోకపోయిన పక్షంలో ఆరోగికి కార్డురూపంలో వుత్తరం వ్రాయబడుతుందనీ చెప్పారు.

ఏమైతో పావం, డాక్టరు రామచంద్రారెడ్డిగారు వందన సమర్పణం చేస్తుంటే వారికి కళ్లు చెమ్మగిల్లి ఆయాసం ఎక్కువైంది. పేదసాదకు సేవచేస్తున్న ఈక్లినిక్ రాజకీయాలకు అతీతమైనదనే పేరుతెచ్చుకుంటే రామచంద్రారెడ్డిగారి కృషి సార్థకమవుతుంది.

—హా. వి.

— —

శాసనసభలో నెల్లూరు ఆధిక్యత

శాసనసభలో అపారి నెల్లూరు ఆధిక్యత స్పష్టంగా కనుపిస్తుంది–

రైట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ స్వర్ణ వేమయ్య–

క్రొత్తగా యేర్పడిన పీపుల్స్ డెమోక్రటిక్‌పార్టీ (నేషనల్ డెమొక్రాట్సు) నాయకుడు శ్రీ బెజవాడ పాపిరెడ్డి–

అసెంబ్లీ ఉపాధ్యక్షుడు శ్రీ అన్నదాత మాధవరావు–

స్వతంత్రపార్టీ, జనకాంగ్రెస్ విప్పులు శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డి, శ్రీ రావిపాటి మహానంద–

ఇదంతా నెల్లూరు ఆధిక్యత కాదంటారా?

ఏ. సి. మంత్రిత్వం

(మొదటిపేజీ కొరవ)

ఏ. సి. సుబ్బారెడ్డిగారలు తిరుగా కలసుకోలేదు; మధ్యవర్తుల్‌ద్వారా రాయబారాలేమైనా జరుగుతున్నాయో ఏమో చెప్పలేము. గురువారం మధ్యాహ్నం ఏదైనా ప్రకటన వెలువడుతుందని అనుకొంటారు. గురువారం రాత్రివరకు యీ సమస్య యీ దశలోనేవుంది.

ఇతర పార్టీలనుండి తెలియజేయడంలో ముఖ్యమంత్రి సుబ్బారెడ్డిగారిని తన మంత్రివర్గంలోకి తీసుకోవటకు నిర్ణయించుకున్నారు. వారితోపాటు వారి వర్గీయులు ఒకరిద్దరినికూడా తీసుకునే ఆలోచన ముఖ్యమంత్రికి వుండినది. ఈ విషయంలో వారు ముఖ్యులైన తన అనుయాయులతో సంప్రతించడం, వారి అభిప్రాయాలు తీసుకోవడం, వారిని ఒప్పించటకు ప్రయత్నించడం జరిగింది ముఖ్యంగా ఏ. సి. సుబ్బారెడ్డిగారి మంత్రిత్వం విషయంలో నెల్లూరువారినుండి ఈ సారికూడా తీవ్ర వ్యతిరేకతనే ముఖ్యమంత్రి ఎదుర్కోవలసి వచ్చినట్లుంది. జిల్లాలోని కాంగ్రెస్ శాసన సభ్యులలో ఏ. సి. వ్యతిరేకులు మంత్రివర్గంలోకి వారిని తీసుకోవడంపట్ల తమ విముఖతను స్పష్టంగా ముఖ్యమంత్రికి తెలియజేశారట. ఇద్దరు శాసనమండలి సభ్యులు, ఒక స్వతంత్ర సభ్యుడుకూడా బ్రహ్మానందరెడ్డిగారికి తమ నిరసనను తెలియజేశారట. కాంగ్రేసేతరుడైన మరో శాసనసభ్యుడుకూడా ఈ విధంగానే ముఖ్యమంత్రిని కలుసుకొని చెప్పినట్లు తెలిసింది. రాజధానిలోనేవుండిన నెల్లూరుజిల్లావరిష్ఠ చేర్మెన్ చంద్రశేఖరరెడ్డిగారిని ముఖ్యమంత్రి పిలిపించుకొని, ఏ. సి. సుబ్బారెడ్డిగారికి మంత్రిత్వం ఇవ్వదలచుకున్న తన నిర్ణయాన్ని వారికిచెప్పి, ఏ పరిస్థితుల్లో ఇవ్వవలసివస్తున్నదోకూడా వివరించి సుబ్బారెడ్డిగారికి మంత్రిత్వం యిచ్చినంత మాత్రాన జిల్లాలో తమ వర్గీయులకు ఎలాంటి అపకారమూ జరగదని, దానికి తాను హామీ యివ్వగలనని స్పష్టంచేసినట్లు తెలుస్తున్నది. కాని చంద్రశేఖరరెడ్డిగారు మాత్రం సుబ్బారెడ్డిగారి మంత్రిత్వంవల్ల జిల్లాలో కలుగబోయే పరిణామాలను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారని, ప్రస్తుతం వారికి మంత్రిత్వమివ్వడం తమకు నష్టం కలిగించడమేనని చెప్పాడని తెలుస్తున్నది. ఇదంతా వారంరోజుల క్రితపు వర్తమానం.

నగాటికి నగం రాష్ట్రాలలో ప్రతిపక్షాలు అధికారానికి రావడం; హరియాణాలో మాత్రంగా కాంగ్రెస్‌వాదులు ఎదురుతిరిగి కాంగ్రెస్ మంత్రివర్గం పతనంకావడం; పాండిచేరిలో వాయకత్వంపట్ల కాంగ్రెస్‌వాదుల అసంతృప్తివల్ల వ్యతిరేకత పీర్పడడం -నయోధ్యయిలు, అందులో ముఖ్యంగా ఏ. సి. సుబ్బారెడ్డిగారికి మంత్రివర్గంలో స్థానమిచ్చి, పార్టీలో ఐక్యతను కాపాడుకోవలసిన అవసరం వున్నదని ముఖ్యమంత్రి భావించి వుండవచ్చునని వూహిస్తున్నారు. అదీగాక శాసనసభలో అవకాంగ్రెస్ అవతరించడం, దానికి ఏ. సి. సుబ్బారెడ్డి వరోక్ష నాయకుడు కావడం, కొంతకాలం పిమ్మట సుబ్బారెడ్డి వర్గం రాలు కాంగ్రెస్‌నుండి వైదొలగి జనకాంగ్రెస్‌లో చేరిపోగలరనే వార్తలు బయటకు పొక్కడం బ్రహ్మానందరెడ్డిగారి ఈ పర్యటకు మరొక కారణం కావచ్చునని కూడా వూహించబడుతున్నది. రాష్ట్రంలో తన నాయకత్వాన్ని సవాల్ చేసే పరిస్థితి లేకుండాచేసుకోవడం, రాష్ట్రంలో కాంగ్రెస్ ఐక్యతతో ధృఢంగా వున్నట్లు ఆ పెద్దపేరు తనకు రాకుండా చూసుకోవడం బ్రహ్మానందరెడ్డిగారి వుద్దేశ్యంగా వుండవ

నమ్మకానికి
నాగరికతకు
★
గుండాల
వెంకటసుబ్బారెడ్డి & సన్సు
నగల వర్తకులు
చిన్నబజారు — నెల్లూరు.

లారీలు - ట్రాక్టరు
అమ్మబడును

లారీ నె. A P N 3326 (65 మోడలు) ఫార్గో – లారీ నెం. A P N 3022 (64 మోడలు) – ట్రాక్టరు A P N 3036, వాగెల తొట్టితో సహా అమ్మబడును.

వివరములకు - ఫోను : 300.

కె. చంద్రశేఖరరెడ్డి,
దర్గామిట్ట నెల్లూరు-3.

నందికొట్కూరు
డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

O. S. 197 of 60. E. P. 56 of 66.
నంగిరెడ్డిగారి చంద్రశేఖరరెడ్డి —వాది.
నంగిరెడ్డిగారి కృష్ణారెడ్డి —ప్రతివాది.

ఈ నెంబరులో వాది ప్రతివాది తా॥ పెద్యాల దాఖలా భూమిని యాలమునకు కోరినాడు. వేలంవాయిదా 29-5-1967 తేదిన యున్నది. కావలసినవారు వాయిదా రోజున పై కోర్టులో హాజరై సవాలు చేయ వలెనని తెలుపడమైనది.

షెడ్యూలు:- కర్నూలు డి॥ నందికొట్కూరు తా॥ నందికొట్కూరు సబు డి॥లో చేరిన కడుమూరు గ్రామంలో ప్రతివాది తాలూకు భూమివివరము:-

సర్కారుకుష్కి: సర్వే నె. 135/1 రు, యె 4-11 సెంట్లు, శిస్తు రూ. 6-19 పై. వర్ధమానుచేను పూర్తి.

—ఆర్. సి. సుబ్బయ్య - అడ్వకేటు.

ఒంగోలు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 327 of 1966.
రాయిడి వెంకటేశ్వర్లు — వాది.
రాయిడి వెంకయ్య —ప్రతివాది.

పై నెంబరున వాది ప్రతివాదిపై రూ. 300/- లకు దావా చేసినందుకు ప్రతివాది నోటీసు తీసుకొనక కాలయాపన చేయుచున్నందుకు పై కోర్టువారు నోటీసు నిమిత్తం 11-4-67 తేదికి వాయిదా వేసినారు. గనుక వాయిదా రోజు పగలు 10 గం॥కు పైకోర్టునందు హాజరై ఆక్షేపణలు తెల్పుకొనవలసినది. లేనియెడల ప్రతివాది పరోక్షమందు దావా తీర్మానించబడునని ఇందుమూలముగ తెలుసుకొనేది.

— కె. సంజీవరావు - అడ్వకేటు.

కుష్ఠు-బొల్లి
సర్వమేహపొడలకు దివ్యౌషధము.
రెడ్డి అండ్ కో., (Regd)
H. O.
గోపాలపురం - తూ. గో. జిల్లా.
బ్రాంచి:
ట్రంకురోడ్డు—నెల్లూరు.
వేలుమొదలియార్ వర్కుషాపుప్రక్కన

పసిరికలు -
- కామెర్లు
భయపడపనిలేదు
•
డాక్టరు సి. రామయ్యంగారు.
రంగనాయకులపేట—నెల్లూరు

తారలు - పెళ్లిళ్లు

నలుగురు బిడ్డలతండ్రికి రెండవభార్యకాబోతున్న వైజయంతిమాల!

"బ్రహ్మచారియువకులకు సినిమాతారలపైమోజు. సినీతారలకు సంసారులపై మోజు" అన్నాడు ఇటీవల ఒక సినిమా మిత్రుడు. చాలామంది సినిమాతారలు, సినిమావారిని మినహాయించి ఎవరినైనా ప్రేమించడానికి సిద్ధపడడం వాకుతెలుసు. ఒకతార బాహాటంగానే అనంగతిచెప్పింది.

ఈమధ్య సినిమాతారలపెళ్లిళ్లు, ప్రణయాలు చూస్తుంటే అది అక్షరాల నిజం అనిపిస్తోంది. క్రికెట్ ఆటగాణ్ణి ఒకరు 'లా' చేస్తే, కాలేజి లెక్చరర్‌ను ఒకరు వరించారు. మిలిటరీవాణ్ణి ఒకరు ప్రేమిస్తే, ఇంజనీరును ఒకరు ప్రేమించారు.

ఆ కోవలోకి చేరుకున్నది వైజయంతిమాల. బొంబాయి నిర్మాతల శయంకొద్దీ ఒక్కొక్క తార పెళ్లాడేస్తూంది. వైజయంతిమాల ఒక బొంబాయి డాక్టరును ప్రేమించడం, ప్రదానం జరుపుకోవడంకూడా అయిపోయింది.

డాక్టర్ సి. ఎల్. బాలీ అనే బొంబాయి డాక్టరుతో వైజయంతిమాల వివాహ ప్రదానం గతవారంలో జరిగిపోయింది.

ఈ ప్రదానోత్సవానికి పత్రికలవారిని పిలవలేదట. ఉంగరాలు మార్చుకోవడం, తీపి తినిపించడంతో లాంఛనాలు జరిగాయి.

ఈ వుత్సవానికి ఫిలిం ప్రొడ్యుసర్లు ఎఫ్.సి. మెహ్రా, ప్రకాశ్ మెహ్రా, కాంబెల్, ఎస్. కృష్ణమూర్తి హాజరైనారు. ఈ నలుగురు నిర్మాతల చిత్రాలలో ప్రస్తుతం వైజయంతిమాల నటిస్తోంది.

వైజయంతీమాల ఫిలింజీవితం 'జీవితం'తో ప్రారంభమైంది. ఎ. వి. ఎం. వారి 'లడ్కి'తో ఆమె హిందీ తెరకెక్కింది.

డాక్టర్ బాలి, రాజ్‌కపూర్‌కు మిత్రుడు. కొంతకాలంక్రితం రాజకపూర్ స్వయంగా వైజయంతీమాలను డాక్టర్ బాలికి పరిచయం చేశారు. తొలిచూపులోనే వీరికి ప్రణయం ఏర్పడ్డట్లున్నది.

వైజయంతీమాల వయస్సు 27 సంవత్సరాలు. డాక్టరు బాలి వయస్సు 44 సంవత్సరాలు. డాక్టరు బాలికి భార్య, పిల్లలూ వున్నారు. మొదటిభార్యతో విడాకుల ఏర్పాట్లు జరుగుతున్నాయి.

మొదటిభార్య వల్ల ఆయనకు నలుగురు పిల్లలు. గత నవంబరులో మొదటిభార్య కోర్టులో దావావేసింది. అందులో ప్రతివాదులు డాక్టర్ బాలి, వైజయంతిమాల. కోర్టుతీర్పులేకుండా ఏర్పాట్లుపూర్తి అయినాయని, డాక్టర్ బాలి, వైజయంతిమాల త్వరలో వివాహం చేసుకోవడానికి నిర్ణయించుకున్నారని తెలుస్తున్నది.



'కంచుకోట'లో కాంచన నృత్యం.

మొరార్జీ అంటే సినిమాపరిశ్రమకు సింహస్వప్నమా!

శ్రీ మొరార్జీదేశాయ్ కావడానికి చాలామంది సినీ నిర్మాతలకు మిత్రుడే కాని, అవసరంవచ్చినపుడుమొండిచెయ్యిచూపించేపటం. లోగడ సినిమా పరిశ్రమ సమస్యల విషయంలో, సెన్సార్ విషయంలో, ఫిలిం నిడివి విషయంలో కఠినంగా ప్రవర్తించాడట.

పరిపాలనా సంస్కరణల పెద్దగా శ్రీ దేశాయ్ నిజాయితీగా వ్యవహరించడం,

శార్వరి

కొంతకాలం మంత్రి పదవిలో లేకపోవడం వల్ల 'బ్లాక్ మనీ' వ్యాపారాన్ని ఆర్థికమంత్రిగా అరికట్టగలడని అంచనా. ఫిలిం పరిశ్రమ సగం నాశనం కావడానికి పెద్ద తారలు అలవాటుపడ్డ 'బ్లాక్‌మనీ' ఒక కారణం.

మన చిత్రాలు విదేశాలలో షూటింగు జరపడానికి విదేశీద్రవ్యం మంజూరు చేసింది ఈయనే. అయితే మంజూరుచేసిన మొత్తానికి నాలుగురెట్లు అదనంగా విదేశీ ద్రవ్యాన్ని సంపాదించాలన్నది నిబంధన. శ్రీ దేశాయ్ వెనకటి అంతటి మొండిగా, పట్టుదలగా ఈ సారి వుండకపోవచ్చునని సినిమా జోస్యం.

ఏమైనా సినిమా పరిశ్రమ మందంగానేవున్నది. నిర్మాణంఖర్చులు పెరగడం ఒకఎత్తు. ప్రముఖ నటీనటులు బాహాటంగా రహస్యంగా తీసుకునేడబ్బు (రేట్లు పెరిగిపోవడం, ఒకకారణం) ఒక్క హీరోకి, హీరోయిన్‌కి 3 లక్షలు యివ్వవలసిన స్థితిలో పరిశ్రమ ఎలా ముందంజవేస్తుంది? నటీనటులరేట్లు తగ్గి, బ్లాక్‌మని అవసరం లేకుండాపోతేతప్ప, నన్నకారు నిర్మాతలు నిలబడలేరు. అందుకు శ్రీ మొరార్జీదేశాయ్ కృషిచేస్తారా?

మొరార్జీదేశాయ్ కేంద్ర ఆర్థికమంత్రి కావడం దేశానికి ఏమైనాగాని, సినిమా పరిశ్రమకుమాత్రం సింహస్వప్నంగా వున్నది. శ్రీ దేశాయ్ మొండివాడు. పట్టుదలకలవాడు. ఆయన విధానాలు కఠినంగా వుంటాయి. 'ఎక్స్‌పోజ్డ్ ఫిలిం'పైన ఎక్సయిజ్ పన్ను విధించిన ఘనత ఆయనదే.

సుజాతాఫిలిమ్స్‌వారి 'హంతకునిహత్య' మార్చి 31న విడుదల అవుతూంది. అసలు సినెలు చిత్రాలకన్న డబ్బింగ్‌చిత్రాలనే తెలుగు ప్రేక్షకులు ఆదరించడంతో నిరుడు, ఈఏడు డబ్బింగు చిత్రాల డిమాండ్ పెరిగింది, పెరిగిపోతూంది.

హంతకుని హత్యలో సావిత్రి, కె. ఆర్. విజయ, ఎస్. వి. రంగారావు, చంద్రబాబు, మనోహర్ నటించారు. ఇది డిటెక్టివ్ మిస్టరీ.

సెట్సుతారకె ఆర్. విజయ అలంకారాలకే రు 25 వేలు ఖర్చుచేశారు. సావిత్రి ఇల్లాలుగా, తల్లిగా, తన వైవిధ్యమైన నటనతో చిత్రానికే ఆరవప్రాణంపోసింది.

ఈ నెల 24న శ్రీ ప్రొడక్షన్స్‌వారి చిత్రంబొట్‌డోర్ ఊటీలో ప్రారంభమైంది. చంద్రమోహన్, కాంచన, కృష్ణ ఈ షూటింగులో పాల్గొంటున్నారు. కాంచన, చంద్రమోహన్‌లపై ఒకపాట చిత్రీకరిస్తున్నారు. ఇందులో వాణిశ్రీ, సంధ్యారాణి, నాగయ్య, నాగభూషణం, రావి కొండల రావు, కె. వి. చలం, టి. ఎస్. మూర్తి కూడా నటిస్తున్నారు.

విజయశ్రీ ప్రొడక్షన్స్‌వారి 'పాండవుల బాల్యకథ'' (గజగౌరీవ్రతం) క్రితం శుక్రవారంనాడు అడయార్ సత్యాస్టుడియోలో ప్రారంభమైంది. పూసపాటి కృష్ణ రామరాజుగారు స్విచ్ ఆన్ చేశారు. శ్రీ ఎన్. టి. రామారావుగారు క్లాప్‌కొట్టారు.

ఇందులో అంజలీదేవి, జి. వరలక్ష్మి, కాంచన, కాంతారావు, ధూళిపాల, బాలయ్య, ముక్కామల, నాగయ్య నటిస్తారు. డైరెక్టర్ పి. సుబ్రహ్మణ్యం. నిర్మాతలు పి. ఎస్. సత్యనారాయణరాజు, కె. హనుమంతరావు.

కౌముదీ ఫిలిమ్స్‌వారి 'కొంటెపిల్ల' చిత్రాన్ని యీ మధ్య చూపించారు. ఇది బి. సరోజాదేవి, నాగయ్య, కాంచన, రాజసులోచన, ఎం. జి. ఆర్. నటించిన తమిళచిత్రానికి తెలుగు డబ్బింగ్.

ఇది చూస్తున్నంతసేపు పనక జెమినీ వారి 'చంద్రలేఖ' జ్ఞాపకంవచ్చింది. సర్కస్ బ్యాక్‌గ్రౌండు ప్రధానంగా, ఒక మిస్టరీకథ. ఒక హత్యాప్రయత్నం.

అన్యాయంగా ఆర్జించిన డబ్బుతో కుబేరుడైన ఒక నాగయ్యగారు, ఆయన చిన్నభార్య, మొదటిభార్య కూతుళ్లు రాజసులోచన, సరోజాదేవి. అందులో రాజసులోచన ఒక గామాను ప్రేమించింది, సర్కసులో చేరింది. సరోజాదేవి పినతల్లి ఆరడి పడలేక పారిపోతోయి, రామచంద్రన్ చేతుల్లో పడుతుంది. అతను అతి మంచివాడు కావడంతో, ఆ అందాల కొంటెపిల్లను ఆమె తల్లిదండ్రులకు అప్పగించడంతోబాటు ఆ నాగయ్యగారు పోషించిన వ్యక్తి ఈ రామచంద్రన్ తండ్రిగారు కావడం, ఆ అమ్మాయి సంరక్షణ బాధ్యత ఆనాగయ్య, ఈరామచంద్రయ్యకు అప్పగించడం జరిగింది. ఆ కొంటెపిల్ల పెళ్లికని రెండులక్షలు లాయరుకు యిస్తాడు. ఆకొంటెపిల్లనే పెళ్లిచేసుకోవాలని చిన్నపెళ్లాం తమ్ముడు, డాక్టరుగా ప్లానువేస్తాడు. మొత్తంమీద కొంటెపిల్లపై హత్యాప్రయత్నం జరుగుతూవుంటుంది. ఆమె పారిపోతూవుంటుంది. ఆమె వెనక పడుతుంటాడు ఎం. జి. ఆర్. చివరికి ఆ 'కొంటెపిల్ల'ను చంపదలచింది అనలు వాడు ఎవరూకాదని, ఆ ఎం. జి. ఆర్.ను ప్రేమిస్తోన్న ఒక నర్సు 'కాంచన' అని తేలుతుంది. అలా అని ప్రేక్షకులను నమ్మమంటారు.

ఈ సినిమా, కథగా, ఆహ్లాదకరంగా పల్లెటూరిలో పొత్తిగా ప్రపంచజ్ఞానం లేనివారు చెప్పుకోవడానికి పనికివస్తుంది. సభ్యత, ప్రపంచజ్ఞానం వున్నవారెవరూ ఎం. జి. ఆర్. నటనను, ఆ కథనుకూడా సహించలేరు.

డబ్బింగ్‌చిత్రాలుతీసేనిర్మాతలు (వీరు నిర్మాతలుకారు, డబ్బుగలవారు) ముఖ్యముగా గమనించవలసిన అంశాలు కొన్ని వున్నాయి– అసలుకథ బలమైనదా కాదా, అది తెలుగు వాతావరణానికి సరిపోతుందా,అనేది గమనించాలె. కథరక్తికట్టని పక్షంలో ఏ డబ్బింగు సినిమా అనుకున్న ప్రయోజనం సాధించలేదు.

అయితే ఇందులో చిన్నసైజు ముష్టియుద్ధాలు, సర్కసుఫీట్లువున్నాయి. కనుక జనం చూస్తారు. సరోజాదేవికోసం కూడా చూసేవారు లేకపోలేదు.

డబ్బింగ్‌విషయంలో సంభాషణలు అతకలేదు. సింక్రనైజ్‌కాలేదు. కొన్నిచోట్ల అరవ-తెలుగు అనిపించిందిగాని అనిశెట్టి సుబ్బారావుగారు అనువదించినట్లు లేనేలేదు.

దక్కనికథ, కుటుంబగాథకలచిత్రాలు డబ్బింగ్‌చేస్తే కాస్త ప్రయోజనంవుంటుంది.

తారల మొగుళ్లకు డిమాండు

మూగమనసులు, హిందీమిలన్ బొంబాయిలో ప్రివ్యూవేసినపుడు నూతన్, జమున (మిలన్ నటీమణులు) కన్న వారిభర్తలు రజనీష్‌బహల్, కె. వి. రమణరావుకు డిమాండ్ ఎక్కువైంది. అంత అందమైన తారల మొగుళ్లు యింకెంత అందగాళ్లోనని జనం విరగబడి చూచారట. వారికన్న, వారిభర్తలకే రోజా ఉత్తరాలు ఎక్కువగా వస్తున్నాయట.

"కొంటెపిల్ల" —ఒక సమీక్ష

తారకరామా పిక్చర్స్
శ్రీకృష్ణావతారం

కృష్ణుడు శ్రీ ఎన్. టి. రామారావు; అష్టసఖులు దేవిక, కాంచన, ఎల్. విజయలక్ష్మి, కృష్ణకుమారి గీతాంజలి, సుకన్య, సంధ్యారాణి, రత్నశ్రీ.

జయంతి పిక్చర్స్
తెలుగు జానపదం

ఇటీవల వాహినిలో ప్రారంభమైన జయంతివారి జానపదంలో శ్రీ ఎన్. టి. రామారావు, శ్రీమతి సరోజాదేవి నటిస్తున్నారు. వీరుగాక గీతాంజలి, పద్మనాభం, రాజనాల, బాలసరస్వతి వున్నారు. కె. వి. రెడ్డి దర్శకుడు.

పై అధికార్లు విచారించారా? విచారిస్తారా?

మర్రిపాడు దురంతం

అర్ధరాత్రిసమయంలో మంత్రసాని ఇంట్లో దూరి అత్యాచారం-వైద్యసహాయంకూడా అందని దయనీయోదంతం!

ఈనెల 23 తేది అత్మకూరునుండి మరొకశేఖ వచ్చింది. అంతకు ఇరవై రోజులక్రితం ఉదయగిరి తాలూకా మర్రిపాడులో ఒక హృదయ విదారకమైన సంఘటన జరిగిందని, అది మాకు తెలియ నందున వ్రాయలేదేమో నంటూ, ఆ లేఖలో ఆ సంఘటన వివరించ బడింది.

ఆ సంఘటన మర్రిపాడు మిడ్‌వైఫ్‌కు సంబంధించినది. ఆ విలేఖరి వెలిబుచ్చినట్లు హృదయవిదారకమైనదే. ఆ విలేఖరి వృత్తాంతం చేరిన తర్వాత దాని నిజా నిజాలు దృవపరచుకుందామని నెల్లూరులో విచారించాము. కాని మాకెక్కడా ఆధారం దొరకలేదు. వ్రతిక వ్రచురణ తుది నిమిషంలోకూడా వ్రయత్నించాము; వివరాలు సంపాదించలేక పోయాము. వ్రాసిన విలేఖరి ఆపరిచయస్తుడైనందున, ఆలేఖ పోస్టులో వచ్చినదైనందున; అందులోని వృత్తాంతం వాస్తవమా కాదా అనేది తెలియ సందున వ్రకటించలేక పోయాము. తర్వాత మేము విచారించిన దానిబట్టి ఆ విలేఖరి వ్రాసిన సంఘటన యద్ధార్థమేగాని, అత నిచ్చిన వివరాలు పూర్తిగా వాస్తవాలు కాదని తేలింది. ఆ విలేఖరి ఆ మిడ్‌వైఫ్ మరణించిందని తెల్పాడు; కాని ప్రాణ గండంనుంచి ఆమె బయటపడి ఆరోగ్యంగా వుంది.

ఉదయగిరితాలూకా మర్రిపాడు అంటే బహుశా ప్రాథమిక ఆరోగ్యకేంద్రంవుండే గ్రామం. ఫిబ్రవరి 24 తేది అర్ధరాత్రి సమయంలో మిడ్‌వైఫ్ ఇంటికి ఎవరోవచ్చి ఆమెను పిలిచారు. అది వరిచయస్తుని గొంతైనందున ఎందుకోనని ఆమె తలుపు తీసింది. అతను ఇద్దర్నివేశించి, ఆమె పైనబడి, దౌర్జన్యంగా ఆమె బంగారు గాజులను పెరుక్కొని పారిపోయాడు. అతను వెళ్ళివెళ్లడంతోనే ఇంకోవ్యక్తి మరి కొందరితో లోవలికివ్రవేశించి ఆమెను తుక్కుదరాకొట్టారు. ఆమె స్పృహదప్పి పోయినట్లు నటించేసరికి, ఆమె చనిపోయిం దేమోనని భయపడి పారిపోయారు. ఈ మిడ్‌వైఫ్ దీనస్థితినిచూచిన కొందరు ఆమెను వుదయం అప్పటి హాస్పిటల్‌కు తీసుకపోయారు. డాక్టరుగారు ఆమెను చూడలేదు; 11 గంటలకు వెళ్ళిన ఇం జక్షన్‌యివ్వటంతో ఆది తనకు రియాక్షన్ యిస్తుందని ఆమెచెప్పింది; అంతే, అతను తననుండికాదని వదిలేశాడు ఎవరో ఒక పుణ్యాత్ముడు (అతనూ ఒక వుద్యోగినట) ఆమెను ఆత్మకూరుహాస్పిటల్‌కు తీసుక పోయాడు. ఆ డాక్టరుగారు ఎం. బి. బి. ఎస్ అనే సర్టిఫికేట్ తెస్తేతప్ప చేర్చుకోడానికి లేదన్నాడట. మర్రిపాడు డాక్టరుకు, తనకు సరివడదని, అందువల్ల సర్టిఫికేట్ తెచ్చుకోవడం సాధ్యంకాదని, బెడ్ పేషెంటుగానైనా చికిత్సచేయమని కోరిందట. ఆమె తనవట్టబరిగిన దురంతాన్ని గూర్చి ఆత్మకూరు పోలీసుకు రిపోర్టుకూడా యిచ్చిందట. కాని తర్వాత పోలీసధి కారి మరెవరితోనో ఆమెవద్దకువచ్చి ప్రథుత్వోద్యోగిగావుండి ఈ విధంగా రిపోర్టుయివ్వడం మందిదికాదని నలభై యిద్దారని, ఆమె వినకపోవడంతో కాస్త బెదరింపుధోరణిలోకూడా చెప్పడం జరిగిం దని, ఆ బెదరింపులకూ ఆమె లొంగక పోయేసరికి, ఆమె చెప్పినవ్రకారం స్టేట్ మెంటు వ్రాసుకొనిపోయారట. కోవూరు తాలూకా గ్రామంలోవున్న ఆ మంత్రసాని తండ్రికి ఈ దురంతం విషయం తెలిసి, ఆత్మకూరుకుపోయి ఆ మె ను టాక్సీలో తీసుకొచ్చేశాడట.

ఇప్పుడు ఆమె బాగున్నది. తండ్రి వద్దనే వున్న ది. ఈ వృత్తాంతాన్నిగూర్చి న్యాయంగా తెలుసుకొనుటకు పోయిన మా వ్రతినిధి ఆమెనుచూడడంకూడా తటస్థిం చింది. వ్రైన వివరించిన వృత్తాంతం ఆమె తండ్రినుండి మావ్రతినిధి సేకరించ గలిగి నదే తనపేరుగాని, తనకుమార్తె అయిన ఆ మంత్రసాని పేరుగాని వెల్లడించవద్దని తండ్రికోరడట; వెల్లడించబోమనే హామి మీదనే ఈవృత్తాంతాన్ని వివరించాడట. అందువల్ల వారిపేర్లు మేము ఇవ్వ లేక పోతున్నాము.

అవమానంతో ఆ తండ్రి చెవ్వ లేక పోయాడుగాని, ఆ మంత్రసానివై అర్ధ రాత్రి సమయంలో దౌర్జన్యం జరగడమే గాదు, అంతకుమించిన అత్యాచారంకూడా జరిగివుంటుందని అనుకోవలసివస్తున్నది. అత్మకూరునుండి మావు వచ్చిన వృత్తాంతం లోని కథనం ఈ అనుమానానికి అస్కా రం కల్గిస్తున్నది. ఆ మంత్రసాని స్వగ్రా మం చేరినతర్వాత ఈ సంఘటన విష యమై కలెక్టరుకు, ఎస్. పి. కి, డి. ఎం. ఓ. కు రిపోర్టు చేసినట్లు తెలుస్తున్నది. ఆ రిపోర్టులో ఆమె మర్రిపాడు డాక్టరు ను గూర్చి వ్రత్యేకంగా పేర్కొన్నట్లుకూడా తెలుస్తున్నది. తనమీద జరిగిన అత్యా చారంమీద ఆమె అత్మకూరు పోలీస్‌కు యిచ్చిన ఫిర్యాదుపై ఏమి చర్యజరిగిందో; జిల్లా అధికార్లకు యిచ్చిన రిపోర్టుపై వారేమి చర్యతీసుకున్నారో తెలియదు. ఒంటరిగావున్న ఒక యువతిపట్ల, అందులో వ్రభుత్వోద్యోగియైన ఒక స్త్రీ పట్ల జరిగిన ఈ అత్యాచారం విషయంలో పోలీస్‌గాని, కలెక్టరుగాని, జిల్లా వైద్యశాఖాధికారిగాని వుపేక్షించరనే మా నమ్మకం.

ఈ సంఘటననుగూర్చి తెలిసినతర్వాత గ్రామాలలో, అందులో మారుమూల గ్రామాలలో వుద్యోగంచేయుటకు వి స్త్రీ

—కొరవ 8 వ పేజీలో



కుతిరాలు లోకల్స్

వడగండ్లవాన- వాతావరణ శాస్త్రాంశాలు

కొన్ని దశాబ్దాలక్రితం కురిసిన వడగళ్ల వాన మళ్లీ మొన్న వచ్చ ం దోజులక్రితం కురిసింది మన వ్రాంతంలో. నాకు వుగ తెలిసినతర్వాత వడగళ్లవాన పడలేదు. ఈ వ్రకృతి వైవరీత్యాన్ని కళ్ళారా చూడ గలిగినందుకు వొక 'థ్రిల్' అనుభవిం దాను. నెల్లూరు వట్టణ వరినరాల్లోనే గా కుండా గూడూరు, సూళ్ళూరుపేట వ్రాంతాల్లోను; కందుకూరు వల్లెల్లోను యీ వడగండ్లు కొస్తిగానే పడ్డాయని మా విలేఖర్లు తెలియజేశారు. వాకాడు కాలేజి అవరణంలో యీ వడిగండ్లవాన కొంత వీరత్వాన్నే కలిగించినట్లున్నది. సంవ త్సరంక్రితం దాదావు వదివేల రూపాయల ఖర్చుతో కాలేజు ఆకాలేజిలో నిర్మించిన లాల్‌బహదూర్‌శాస్త్రి కళాఖండం కూలి పోయిందట; అట్లనే కెమిస్ట్రీ లేబొరేటరీ సిమెంటురేకులు దెబ్బతిని వడగండ్లు లోవలవడి కొన్ని ఆమ్లాలు, క్షారాలు చెడి పోయాయట. కావలి వ్రాంతంలో వొకరు చనిపోయారని; మరొకరు స్పృహతప్పి పడిపోయారని; మరికొందరికి గాయాలు తగిలాయని వొకవార్త.

ఇట్లనే యితర అంధ్రజిల్లాల్లో యీ అకాల వడగండ్ల వానకురిసి కొంత వీర త్వాన్ని కల్గించినట్లు వత్రికల్లో వార్త లు చదివాం.

అసలు యీ వడగండ్లవాన యెందుకు కురుస్తుంది? దీన్నిగూర్చి వా తా వ ర ణ శాస్త్రం వీంచెప్తుంది? అనే వి ష యా లు నహజంగా సామాన్యులందరిలోను కేతూహలం నహజమే. ముగ్గురు నల్గురు 'సైన్సు' అధ్యాపకులను అడిగినా తెయదన్నారు. కొందడు తెలిసినా తెంగలో అర్థమయ్యే ట్లు ఆ సాంకేతిక విషయాలను తెలియ జెప్పడం సులభంకాదని బుకాయించారు. వి ఆర్. కాలేజి తెక్చరరు శ్రీ వి. ఎస్. రామచంద్రారావుగార్ని అడిగితే, అయన కొంత నమాధానాన్ని, యిందుకు సంబం ధించిన సాంకేతిక గ్రంథ జాలాన్ని పంపారు. అవి చదివినతర్వాత అవ్యవధర్త నయింది—యీ కొన్ని వ్రత్యేకవరిస్థితుల్లో వడగళ్లవాన కురుస్తుందని.

సాధారణంగా జూన్ నుండి సెవ్టెం బర్‌వరకు వర్షాకాలం. ఈ కాలంలో వర్షాలు కురిసేటప్పుడు ఆకాశంలో ఉరుములు, మెరుపులు, గాలి, వర్షం వుంటాయి. ఈ

శివారెడ్డి పద్యాలు

ముగ్గురు ఎమ్మెల్యేలు

తక్కినోళ్ళ నేను లెక్కేసుకోలేదు
వోడిపాయిన వాళ్ళె వెళ్లెవాళ్ళ
బొజ్జల రాఘవయ్య, కొండయ్య, నంజీవి
ఎన్నికల్లో దెబ్బ దిన్నారంటె!

జిల్లాకే అప్రతిష్టది
తల్లినంస్థ కాంగిరేను తల వంచేరే!
నెల్లూరుమండలీయులకు
కల్లకాట్లలేవు వారికన్నెరువేరే!

రేనువును జంపి చెప్పలు
దానముగావింది తప్పుదార్ని దొక్క పా
పానికి వొడిగట్టిరి యిక
దేనికియాగొడవ? అన్నిదినములుమనయా?

అన్నిసీట్లుమావె అనుక్కు యీదపా
ఎన్నికల్లో మాకు యెదురులేదు
అని తలంచ, కాని అర్థాముదిరిగింది
కథ వరాళవమ్ము చిదిక్కృతము.

రాజాజీ శాపం

తల్లక్రిందులొద్ది ఢిల్లీసామ్రాజ్యమ్ము
నన్నుగిల్లిపొద్ది నత్వరంలో
అంచు అరవతాత ఆశీర్వదించాడు
వ్రశ్న చెప్పినాడు వ్రతికల్లో!

కానివేళవచ్చి కాంగ్రేను వడిపోత
గ్రుద్దులాడుకోని గద్దెదిగిత
నీవుగోరినట్టు, నీమాటకొచ్చేది
ఏమిలేదుస్వామి! ఎందుకింక?

ఇంతకడువుమంట ఎందుగ్గబుట్టిందొ
కాటికెదురుజూచె కాలమందు
చివరఘడియలందు అవసానసమయంలో
అరవనాయకునకు అంత్యదశలొ!

విద్యమందినావు నీవు దావూజీలొ,
సకలశాస్త్రములను చదివినావు,
పెద్దకొలువుజేసి పేవర్లకెక్కావు
కాని వోర్వలేవు కల్లిచెడ్డయ!

చింతపండు

ఒక్కసారి మూడుముక్కాలైరూర్పుంది
చింతపండు దాని సిగ్గుజిమడ!
చుక్కలంటెధరలు చూస్తూనెకొన్నేము!
ఒక్కబదుగుమేము బ్రతకలేము!

మిరవకాయ ధరలు మిన్నుముట్టుటజేసి
ప్రజలు నోచుకోల వచ్చడిటిరి,
కారుమెతుకులకును దూరమైపోయారు
రామరాను రామరాజ్యమందు!

తీసుకోండిమందు తీలక్ష్యముండదండి
మామకోండి పులుసు, మనలొమాట
ఎవరు గొనకపోతె ఏంజేసుకుంటాడు
శెట్టిగారు? పురుగుబట్టిపోద్ది!

తాళంబుజ్జి

గన్నమొన్న సెలవు నెల్లూర్లొ రంగడి
తేరు, గరుడసేవ, తెప్ప దాంతొ
స్కూలు క్లోజుజేసి తాళాముబుజ్జేసి
లాగిలాగిచూసె లాకుజేత!

వచ్చె పొయ్యేతలకి మాయమైపొయ్యింది
గాడిరేకిబుజ్జ, గంటసైపు
ముంతకల్లు దీంతొ మునిగిపొయ్యేదేమి?
బోదసిదు దొంగతొత్తుబుద్ధి!

ఏనాది రాజయ్య

తేలు గుడితె అరుకెర్చికట్టేవాడు,
ఏనురుబోసెవాడు పన్నుబట్టె,
ఎన్నికల్లో కల్లా యేనాదిరాజయ్య
కన్నుమూసినాడు కలరదగిలి!

— —

వారంవారం

(3 పేజీకొరవ)

ఇక బంగాళానికి పోదాం. అక్కడ యిద్దరు ముఖ్యమంత్రులు. ఒకరు మంచి కాంగ్రెస్ నీతిగలవారు. మరొకరు నంబూద్రిపాద్ నీతి గలవాడు. వీరి హయాంలో కార్మికుల హడావిడి ఎక్కువైనది. యజమానులు తమకు రక్షణ లేదన్నారు. పూర్వంవలె కార్మికోద్యమాన్ని అణచడానికి పోలీసులను పంపడం లేదని ప్రభువులన్నారు. చర్చ కేంద్రం వరకు వెళ్ళింది.

సోషలిస్ట్ దృష్టిగలవాడు సాధారణంగా న్యాయంగా అటువంటి పరిస్థితిలో ఏంచేస్తాడో అది బెంగాల్ ప్రభుత్వం చేస్తే, కేంద్రం దానిని ఆమోదించవలెను. ఈ విధంగా పారిశ్రామిక శాంతివిషయంలో విభిన్నపక్షాల సహజీవనం— కనీసం విభిన్న సోషలిస్టు దృక్పథీయపక్షాల సహజీవనం— సమకూరుతుంది.

ఇదొక పరీక్ష అందరికి.

. . .

అన్నిటికంటె పెద్దపరీక్ష కాంగ్రెసేతరపక్షాల కలయికను భద్రంగా వుంచడం.

మమ్మల్నడిగితే కాంగ్రెస్— పి. యస్. పి— యస్. యస్. పి, రైట్ కమ్యూనిస్టుల పాక్షిక ఆమోదంతో ఒక సహజమైన కలయిక; రెండవకలయిక స్వతంత్ర + జనసంఘ్. ద్రవిడ మున్నేత్రకజగం దీని ఎవరి చిత్తంవచ్చిన కలయికలో వారు కలియవలెను. లెఫ్ట్ కమ్యూనిస్టుపార్టీ తన విప్లవాన్ని ఏదో విధాన సాగించుకుంటుంది.

ఐతే మొదటి కలయికలోకి కాంగ్రెస్ రావడానికి కొన్ని ఆటంకాలున్నవి గనక దానిస్థానంలో జనకాంగ్రెస్ రావచ్చును. పిమ్మట కాంగ్రెస్ చీలి, ఎవరికి ఏ కలయిక ఇష్టమైతే అందులో కలియవచ్చును.

కాని, అట్లా జరగడం ఎంత బాగావున్నా, అది అసంభవమైపోయింది. ఇది కాంగ్రెస్ మహానాయకులు సాధించిన ఘనకార్యం.

అందువలన యిప్పుడు ఆర్థికంగానూ, భాషా విషయకంగానూ విభిన్నదృక్పథాలుగల పక్షాలు, మళ్ళీ కాంగ్రెస్ పదవిలోకి రాకుండా వుండేందుకై, ఒక కలియగలవు పథకాన్ని సృష్టించుకొని కాలక్షేపం చేయవలసివున్నది.

దీనికి 'కలియికల అధ్యాయం' అనీ, 'అనేక పక్షాల కల్పగోలు' అనీ ఆదరణీయమైన నామకరణాలుచేసి, నూత్న సృష్టిని కాపాడవలెనని హేమాహేమీలు ప్రయత్నం చేస్తున్నారు.

కాంగ్రెస్ పడిపోయింది. మళ్లీ లేవదనుకోండి. ఈ నూత్న సృష్టి అట్లే వుంటుందా?

అప్పుడే రాష్ట్రపతి ఎన్నికవిషయంలో పొరపులు కన్పించడంలేదా? స్వతంత్ర, యస్. యస్. పి, పి. యస్. పి కలిసి జయప్రకాశ్ కావలెనంటే, ద్రవిడ మున్నేత్రకజగం రాధాకృష్ణన్నే దీవించింది. ఈ దీవనకు చెప్పిన కారణం విన్నారా? వృజంసుకునేంత ఆరోగ్యంగా రాష్ట్రపతి లేదని రాజాజీ అన్నాడు గనుక ఆ నంఘ ప్రకారం ఈ దీవన జరిగిందట. అంతకుముందే 'స్వరాజ్య' లో రాజాజీ వ్రాసింది వీరికి కన్పించలేదు కాబోలు! (అందులోని ముఖ్యలు: తాను పదవిని తిరస్కరించడం జయప్రకాశ్ సహజంగాచేసే పనే. ఒకటి రాష్ట్రపతి అయితే ఆనందం. కాని అటీయిదీగాక, పోటీవస్తే, అందరికి ఆదరణీయుడైన జయప్రకాశ్ యోగ్యుడు; పోటీ లేకుండా అతణ్ణి ఎన్నుకోవడం యుక్తం.)

జనసంఘ్ రాధాకృష్ణన్ పక్షంగా నిల్చింది.

ఇక యిప్పుడు గమనించండివరస. కాంగ్రెస్—డి. ఎం. కె. (ద్ర. ము. క)— జనసంఘ్ ఏకమైనవి; స్వతంత్ర, ప్రజా సోషలిస్టుపార్టీ, సంయుక్తసోషలిస్టుపార్టీ ఏకమైనవి.

రెండూ సహజీవనాలే! భిన్నమైన దృక్పథాల కలయికలు. న్యాయానికి ఈ రెండూ కలయికలుకలిసి రాష్ట్రపతిగా ఒకర్ని ఎన్నికచేసివుండవచ్చును.

జయప్రకాశ్ సాధారణ పార్టీరాజకీయాలకతీతుడు. ఈసమయంలో దేశానికి దారిచూపడానికతగినవ్యక్తిగనక, అందరం అనుకూలిస్తే ఆయన రాష్ట్రపతిగా రావడానికి అంగీకరిస్తాడని మసానీ, జోషీ, నాథ్ పాయ్‌గారలన్నారు. రాజాజీ కోరిందిదే. కాని, నమయంవచ్చేసరికి, మాంత్రికచక్రవర్తి పెంచి పెద్దజేసినపక్షమే తనపాఠం తనకే నేర్పింది. ఆ ఇంద్రజాల మహేంద్రజాలకుడి నంజ్ఞను గమనించకపోడు.

ఒకవేళ డి. ఎం. కె. చేయిజారివెళ్ళి కాంగ్రెస్‌తోకలిసి (ఆ నమయానికి కాంగ్రెస్‌లోనివారు స్వతంత్ర పార్టీకి వచ్చేస్తారు) పెద్దపక్షంగా తయారయినా, రాజాజీ శ్రమ వృధాగా పోలేదంటె నమ్మండి. అప్పటికైనా మన ప్రజాస్వామికానికి ఆయనచేసిన సేవ అపారమనుకోండి. డి. ఎం. కె. ను సంపూర్ణంగా జాతీయంచేసినఖ్యాతి ఆయనకే దక్కుతుంది. నిన్సంశయం.

— —

ప్రపంచ వింతలు

(3 వ పేజీ కొరవ)

పిల్లలబడిలోచేరాడు. గ్రుడ్డివారు చేతివ్రేళ్ల సాయంతో బ్రెయిల్లీ యంత్రముద్రణలోని అక్షరాలు నేర్చుకుంటారు. పాఠాలు చదువుతారు. కాని మనమిత్రుడికి ఆ చేతివ్రేళ్లయినా లేవుకదా! నాలుకతో అక్షరాలు చదవడం నేర్చుకున్నాడు. పుస్తకాలంతా సొంగకార్చి తడి చేస్తుంటే అయ్యవార్లు ముందు తిట్టేవారు. మరి పరీక్షవ్రాయడమెట్లా? పళ్లతో కలం పట్టుకొని వ్రాయడమంటే మాటలా? తన ఇరవయ్యోయేట ఒక కొత్తచట్టం అతన్ని ఆదుకున్నది. అతనికోసం ప్రత్యేకంగా 'వోరల్' పరీక్షలు ప్రవేశపెట్టారు. వాటిల్లోనెగ్గాడు.

తనతండ్రికి వొక న్యూజిలాండ్ దేశస్థుడు వొక టేప్ రికార్డర్ యంత్రం బహూకరిస్తే, యుద్ధసమయంలో దాన్ని తనతండ్రి భద్రంగాదాచివుంచి యిచ్చాడు. దాని సహాయంతోనే అతను 'లా' చదివి వుత్తమశ్రేణిలో ప్రథముడుగా వుత్తీర్ణుడయ్యాడు. 1959 సంవత్సరంలో ఏథెన్స్ విశ్వవిద్యాలయంలోని లా స్కూలుకు వచ్చిన 2 వేల దరఖాస్తుల్లో అతనిది ఐదో స్థానం అక్లాసులో అతనొక్కడే ఏకైక అంధుడు! స్కాలర్‌షిప్‌గూడా వచ్చింది. ఏథెన్స్‌లోని వొక 'లా' ఆఫీసులో అప్రెంటిస్‌గా మూడేళ్ళు పనిచేసి; గ్రీక్ సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో కూడిన వొక న్యాయవేత్తల బృందంముందు వొక కేసును జయప్రదంగా వాదించి 'లా' పరీక్షలో పూర్తిగా వుత్తీర్ణుడై ప్రపంచ వింత రికార్డును స్థాపించాడు.

ఇంతచేస్తే, అంతా బూడిదలోపోసిన పన్నీరైంది. తను ఏఆఫీసులోఐతే అప్రెంటిస్‌గా పనిచేశాడో ఆ ఆఫీసులో అతనికి వుద్యోగావకాశం లభించలేదు. వుద్యోగమిచ్చేనాథుడెవడూ ఆ నాగరిక గ్రీకుదేశంలో కనబడలేదు. పేద తండ్రివంచన చేరి, తంటాలుపడుతూ, టేప్ రికార్డుచేసిన కాననగ్రంథాలాన్ని చదువుకొంటు, ఆడపాదడపా మిత్రులువంపే చిన్నచిన్న కేసుల మూలంగా వాలుగుడుచ్చులు కళ్లచూస్తూ విషాదాన్ని దిగ్రమింగుతూ బ్రతికాడు. కడకు వినుగెత్తి రాణి ప్రెడరికా మాతను కలుసుకుంటే ఆమె అనిన సానుభూతివాక్యం: "నాదగ్గరకెందుకొస్తావ్,ఎందరో ముఖ్యులు ప్రముఖులు నీకు సహాయం చేసేవారుండగా?" దానితో అతనికి కడుపు నిండుతుందా? జన్మ సార్థకమవుతుందా?

వత్రికలు గోలచేశాయి. ఈ అంధకారవ యువకుడు విధితో సల్పే పోరాటంలో ఎవరూ స్నేహహస్తమివ్వ అదరించనందుకు వత్రికలన్నీ గ్రీకుల్ని దుమ్మెత్తిపోశాయి. కడకు మొన్నిమధ్యన గ్రీసు వ్యవసాయబ్యాంకు డిప్యూటీ గవర్నరు, అమెరికాలో విద్యగరిపివచ్చిన అధార్య అడెమ్ పెపెలాస్ అతన్నిగూర్చి చదివి ద్రవీభూతమై, న్యాయశాస్త్ర పరిశోధనకు సంబంధించి వొక వుద్యోగమిచ్చాడు. గ్రీక్ చట్టాన్నంతా అమూలాగ్రం పరిశీలించి, ఆధునిక వ్యవసాయాభివృద్ధికి అవరోధంగా వుండే అవకతవక చట్టాలేమైనావుంటే వాటిని వెలికితీసి దర్శించడమే అతనివని. జీతం నెలకు 7 వేల డ్రాచ్‌మాస్ అంటే 233 డాలర్లు; ఇప్పటి మన రూపాయల్లో చెప్పాలంటే 2200 రూపాయలు. రాణి ప్రెడరికా మాత గ్రీకు పరిశ్రమల నమాఖ్యవారితో మాట్లాడి నెలకు 3 వేల డ్రాచ్‌మాస్‌వచ్చే వుద్యోగమొకటి చూపించింది. ఇంకా మరికొన్ని వుద్యోగాలు వచ్చాయి కాని; ఆ పరిశోధనా వ్యవహారమే అతనికి నచ్చిన వుద్యోగంగా ఎన్నుకొన్నాడు. ఇదీ జీవితమంటే. ఒక అంధుడు ఎట్లా ఆత్మావలోకనం చేసుకొని జీవితరహస్యాన్ని, నత్యాన్ని కనుక్కోగలడో బొర్జకటిస్ చూపగలిగాడు. ('రైమ్స్ సౌజన్యంతో').

— —

లోకవృత్తం

(3 వ పేజీకొరవ)

ఆసియాలోనే ఈ అగ్గి-బుగ్గి వర్మలు కాని, 'యూరప్‌లో వాతావరణం ప్రశాంతంగా వున్నది. జర్మనీ గొడవలో మెరమెరలు ఇంకా వున్నవి. జర్మన్లే ఏకమై సమస్యను పరిష్కరిస్తారు.

రష్యా ఫ్రాన్సుతో, బ్రిటన్‌తో, టర్కీతో (టర్కీలో నగం యూరప్‌లో వున్నది) సంప్రదింపులుజరిపి (యిటీవలి కాలంలో) సామరస్యంకోసం ఒప్పందాలు చేసుకున్నది.

అన్నిటిలోనూ సమానాంశం అఖిల యూరప్‌మహాసభ. అనగా యూరప్‌లోని కమ్యూనిస్టు – కమ్యూనిస్టేతర రాజ్యాలు కలిసి ఒక సమావేశంలో తమ భవిష్యత్తునుగూర్చి ఆలోచించుకుని శాంతియుతంగా సహజీవనంచేస్తూ వృద్ధికి రావడానికి పథకం ఆ మహాసభలో వేస్తారు.

దీని భావమేమి? కమ్యూనిజం ఇక యితర సీమలను జయించలేదు. తన గుప్పిటిలోని రాజ్యాలు జారిపోకుండా వుండేందుకై ఆ యితర రాజ్యాలతో రాజీపడి సమాధాన పూర్వకంగా నడవడిని దిద్దుకోవడం మంచిదని రష్యా గ్రహించింది. రష్యా పాలకులు కన్పరచిన వాస్తవిక దృక్పథం గమనించదగినది.

. . .

చైనాకూడా ఆ వాస్తవస్థితిని గ్రహించింది. అందుకనే తన'సాంస్కృతికవిప్లవం' ఆఫ్రికాలో చెలరేగే ప్లాన్‌వేసింది. రష్యాయిది కనిపెట్టింది. ఆఫ్రికాలో చైనా గావించే ఈ దర్యను రష్యా ఖండించింది. ఎందుకంటే ఆదర్యలో రష్యాను తిట్టడమే ఎక్కువభాగం గదా!

— —

మర్రిపాడు దురంతం

(7వ పేజీ కొరవ)

మ్మాతం నిర్భయంగా ఎట్లా ముందుకు వస్తుందా అనిపిస్తుంది. ఏ పరాయి స్త్రీ మ్మాతం ఏగ్రామంలోనైనా ఎట్లా కాపురం చేయగలుగుతుందా అనిపిస్తుంది. దయా ధర్మాలు, న్యాయాన్యాయాలు ఇంకా పల్లెటూళ్లను పూర్తిగా వీడిపోలేదనేనమ్మకం ఒకటుంది. పల్లెల్లోకూడా, కృత్రిమ నాగరికతకు దూరంగాఘన్న మెట్టగ్రామాలలో మానవత మాసిపోలేదనే విశ్వాసంవుంది. కాని మర్రిపాడు సంఘటనవిందే ఆ నమ్మకాలు, విశ్వాసాలు పటాపంచలైపోతున్నాయి. నిస్సహాయులకు సహాయము, రక్షణ పుంటవలసిన పల్లెసీమలు పచ్చి రౌడీలానికి నిలయాలుగా తయారవుతుండడం ఖేదాన్ని కల్గిస్తున్నది. మర్రిపాడు గ్రామానికి ఇది మాయనిమచ్చ. ఈ సంఘటనగూర్చి పోలీస్ పూర్తిగా విచారణజరిపించి కఠినమైనచర్య తీసుకోవాలని కోరుతున్నాము. జిల్లా వైద్యశాఖాధికారి ప్రత్యేకంగా విచారించవలసిన అవసరమున్నదని అభిప్రాయ పడుతున్నాము. ఎవరో రాజకీయవాదులు ఇందులో జోక్యం కల్గించుకున్నారని అంటున్నారు. ఇది నిజమైతే హేయమైనవిషయమని హెచ్చరిస్తున్నాము. ఇది వ్యక్తులకు సంబంధించిన విషయంకాదు. నిస్సహాయురాలైన ఒక స్త్రీవుద్యోగి ప్రాణ మానాలకు సంబంధించినవిషయంగా దీన్ని పరిగణించవలసి వుంటుంది. —మా. వి.

— —

పంచాంగం

ముహూర్తములు

ఏప్రెల్ 1, 5 తేదులు పెళ్ళి ముహూర్తములు.

అబ్దసంధి

ఏప్రెల్ 2 తేది మొదలు 18 తేది వరకు సంవత్సరసంధి.

ఏప్రెల్ తిథులు

1 శని	సప్తమి	రా.	7-29 గం.వ
2 ఆది	అష్టమి	రా.	6-55 గం.వ
3 సోమ	నవమి	రా.	6-51 గం.వ
4 మంగళ	దశమి	రా.	7-16 గం.వ
5 బుధ	ఏకాదశి	రా.	8-10 గం.వ
6 గురు	ద్వాదశి	రా.	9-26 గం.వ
7 శుక్ర	త్రయోదశి	రా.	10-58 గం.వ

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

— —

కోడవరం ప్రి॥ ము॥ కోర్టులో

O.S. 127 of 65. E.P. 16 of 66.
జనపరెడ్డి నర్సానయ్య —డిక్రీహోల్డరు.
చెమిలి సుబ్బారావు — జెడ్జిమెంటుడెట్టరు.

కోడవరం తా॥ కోడవరం గ్రామములోని వస్తుతం 11-వవార్డులో నున్నట్టిన్నీ [ఉ–ద] లకు వాసకల్గి రెండుగదులు నడవసారాలు కలిగినట్టిన్నీ ఖాళీ నివేశనంతో గూడిన పెంకుటియిల్లు షుమారు [తూ–ప] 15 గజములు [ఉ–ద] 8 గజములు కొల్తలు గల పెంకుటియిల్లు అసెస్మెంటు నెం. 1526 రు, డోర్ నెం. 8/148 ఎ, పన్ను రు. 12-08 పై. పెంకుటియింటిలో తె చెట్టను తా॥ క్రీ వాటా పై కోర్టువారి యెదుట 12-6-1967 తేదిన పగలు 11 గం॥ నుండి, సా॥ 5 గం॥ వరకు వేలము జరుపబడును. వేలముదారువచ్చి పాడుకోవచ్చును. కోర్టువారిమదింపు రు. 2000/-
ఇంకను ఇతర విషయములు వేలయువారు వాది అడ్వకేటుగారి ఆఫీసుకువచ్చి తెలుసుకొనవచ్చును.

— కె. వి. నరసింహం—అడ్వకేటు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore.